సూర్య దినపత్రిక
www.suryaa.com



ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 9 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 20


## మేడారానికి బస్సు ప్రయాణం మహిళలకు ఉచితం




- హన్మకొండ డిపో నుంచి రోజుకు 6 ట్రిప్పులు
- 100 బస్సులను నడపుతామని ఆర్ఎం వెల్లడి
- నేడు మేడారానికి ఉచిత బస్సులు ప్రారంభం
- మంత్రిసీతక్క కృషితోనే భక్తులకు సౌకర్యాలు

3 లో



# నేడే కాళేశ్వరంలో మహాకుంభాభిషేకం

- రెండవ రోజువేదమంత్రాలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం
- త్రిపురారి కృష్ణమూర్తి శర్మ-రాణి దంపతుల ఆధ్వర్యంలో ఘటాభిషేకం
- సాంప్రదాయబద్ధంగా క్రతువులు నిర్వహించిన వేద పండితులు
- శ్రీశ్రీశ్రీ తుని తపోవన పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామి చేతుల మీదుగా నేడు కుంభాభిషేకం
- పాల్గొననున్న రాష్ట్ర దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ. శైలజ రామయ్యర్ కమిషనర్, శ్రీధర్‌లు
- 200 మంది పోలీసులతోభారీ బందోబస్తు ఏర్పాటు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం ఫిబ్రవరి 08 మేజర్ న్యూస్: కుంభాభిషేక మహా ఘట్టాన్ని పురస్కరించుకుని రెండవ రోజు శనివారం కాళేశ్వర ఆలయ ప్రాంగణం వేద మంత్రాలతో మార్మోగిపోయింది. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో మహా కుంభాభిషేక మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఉదయం 8 గంటలకు పూజ లు ప్రారంభించారు ప్రాత:సూక్త పఠన మంత్రం, ప్రాత:కాల పూజలు, చండి పారాయణం, సహ స్రఘటా భిషేకం నిర్వహించారు. దేవస్థానం ప్రధాన ఆలయంలోని మంటపంలో ఏర్పాటు మిగతా 2లో..

## రాష్ట్రంలో రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలన సాగిస్తున్నాడు

- నియోజకవర్గంలో అతి త్వరలో ఉప ఎన్నికలు రానున్నాయి
- కుల గణనతో 25 లక్షల మంది బీసీలకు అన్యాయం చేశారు
- కాంగ్రెస్ ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ 420 గానే మిగిలిపోయాయి
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

3 లో






## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి

2 లో

- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పని చేయాలి
- 10 యేండ్లు పాలించిన కేసీఆర్ తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిండు
- రైతును రాజు చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేసింది
- రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

వరంగల్ రవాణా శాఖ పై

## ప్రభుత్వం ఫోకస్

- వరంగల్ డిటిఓ లక్ష్మి సస్పెండ్
- వరంగల్ ఇంఛార్జీ డిటిఓ గా శోభన్ కుమార్




6 లో



## కోగిల అరవింద్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే రేవూరి

పరకాల, ఫిబ్రవరి 08, మేజర్ న్యూస్ సూర్య; ఇటీవల ట్రైన్ ప్రమాదంలో గాయపడి రెండు కాళ్లు కోల్పోయిన కోగిల అరవింద్ ను శనివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పరామర్శించారు. ములుగు రోడ్డు లోని గార్డెన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అరవింద్ ను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంటపరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, పోరండ్ల వేణు , దార్న వేణు గోపాల్, గడ్డం శివ, రమేష్, గోవింద ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# నేడే కాళేశ్వరంలో మహాకుంభాభిషేకం

మొదటి పేజీ తరువాయి..

చేసిన1, 180 కళశాలతో ఆలయ ప్రధాన అర్చకుడు త్రిపురారి కృష్ణమూర్తి శర్మ-రాణి దంపతుల ఆధ్వర్యంలో అచ్చలాపురానికి చెందిన అవధాని దుద్దిళ్ళ మనోహర్ శర్మ ఆధ్వర్యంలో 50 మంది రుత్వికులు సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు.మధ్యాహ్నం 3.30 నుంచి శతచండీ హోమం నిర్వహించారు. అచ్చలాపురం రిత్వికులతో పాటు స్థానిక పండితుల పూజలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకోనుంది శనివారం రాత్రి 7 గంటల నుండి సాంస్కృతి కార్యక్రమాలు, శ్రీ మంగళంపల్లి వేణుగోపాల శర్మ ప్రవచనం, కూచిపూడి నృత్యం నిర్వహించారు.

### 200 మంది పోలీసులతో భారీ బందోబస్తు

ఆదివారం మహా కుంభాభిషేకం ముగింపు కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉండడంతో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. కుంభాభిషేకం సందర్భంగా పీఠాధిపతులు, వేద పండితులు, వీఐపీలు గోపురాల పైకి ప్రధాన దేవాలయాల పైకి వెళ్లాల్సి ఉండడంతో ఆ సమయంలో రద్దీతో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి,మహాదేవపూర్ సీఐ రామచంద్ర రావు, కాళేశ్వరం





ఎస్సై తమాషా రెడ్డి లు బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 200 మంది పోలీసులతో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు.



# విపక్షాల విమర్శలను తిప్పి కొట్టండి

**బిసి కుల గణన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

పరకాల, ఫిబ్రవరి 08, మేజర్ న్యూస్ సూర్య: బీసీ కులగనణ,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, విపక్షాల విమర్శలను త్రిప్పి కొట్టాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారుశనివారం ఆత్మకూరు మండలం కేంద్రంలోని జి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆత్మకూరు , దామెర మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య ,కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి లు పాల్గొని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ బీసీల దశాబ్దాల పోరాటం బిసీ కులగణన మాదిగల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ బిల్లును కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కులగణన పట్ల



ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా జనాభా ప్రాతిపదికన బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన బీసీ కులగణన చారిత్రాత్మకం అని పేర్కొన్నారు.రాష్ట్రంలో కులగణన సర్వే నిర్వహిస్తే కేసీఆర్, ఆయన కుటుంబం సహా ఆ పార్టీ నేతలు కొందరు వివరాలు ఇవ్వలేదని మండిపడ్డారు. వీరంతా ఎందుకు సర్వేలో వివరాలు నమోదు చేయలేదో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.దశాబ్దాలుగా బీసీలలో రాజకీయ చైతన్యం ఉన్న రాజకీయ ప్రాతినిధ్యం అవకాశం లేక చాలా మంది బీసీలు నాయకులుగా ఎదగలేక పోయారని,సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక



బృహత్ సంకల్పంతో కులగణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందని,తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే' పేరుతో కుల గణన కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించిందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తర్వాత దేశంలోనే తొలుత ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని తెలిపారు. తీర్పు వెలువడిన ఆరు నెలల్లోనే తెలంగాణ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ద్వారా సమగ్ర అధ్యయనం చేయించిందని, కమిషన్ సమర్పించిన నివేదికకు ఆమోదం తెలిపిందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎస్సీ



వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకమని, దామాషా ప్రకారం సమన్యాయం, సామాజిక న్యాయం కోసం ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందే విధంగా ఏబిసిడి వర్గీకరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు,సన్న వడ్లకు 500 రూ బోనస్, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 55 వేల పైగా ఉద్యోగాలు ఇచ్చామని, అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన తీసుకెళ్లి, స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య మాట్లాడుతూ కుల గణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశ పెట్టి తీర్మానం చేయటం కాంగ్రెస్ పార్టీ మార్క్ విజయమన్నారు. దీనికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కుల గణన, ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం,రాహుల్ గాంధీ ఆలోచన మేరకు కుల గణన పై సర్వే చేసి పూర్తి చేశామని తెలిపారు. ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి, విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. గత 10 సంవత్సరాల బి ఆర్ స్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన కళ్యాణ లక్ష్మి పథకం, సీఎంఆర్ఎఫ్ లో కూడా అవినీతికి పాల్పడిందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, ఏకసభ్య కమిషన్ ఎస్సీ ల్లోని 59 ఉపకులాలను 3 గ్రూపులుగా విభజించి 1:9:5 నిష్పత్తిలో రిజర్వేషన్లను అమలు చేస్తుందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# మేడారానికి బస్సు ప్రయాణం మహిళలకు ఉచితం

**హన్మకొండ డిపోనుంచి రోజుకు 6 ట్రిప్పులు**

**100 బస్సులను నడపు తామని ఆర్ఎం వెల్లడి**

**నేడు మేడారానికి ఉచిత బస్సులు ప్రారంభం**

**మంత్రిసీతక్క కృషితోనే భక్తులకు సౌకర్యాలు**



ములుగు/ తాడ్వాయి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 8 (మేజర్ న్యూస్): మినిమేడారం జాతరకు తరలివచ్చే మహిళలకు ఉచిత బస్సుప్రయణంను ప్రభుత్వం కల్పించింది. ఏడాది కింద జరిగిన మహజాతరకు మహిళలకు ఉచితబస్సు ప్రయాణం కల్పించింది. అదే తరహాలో అనంతరం ఫిబ్రవరి 12 నుండి 14 వరకు జరిగే మినిజాతరకు కూడ మంత్రి సీతక్క సిఎం దృష్టికి తీసుకెల్లి మహిళలు దూరప్రాంతాల నుంచి మేడారికి రావాలంటె ఇబ్బందితొ కూడుకుని ఉంటుంది. మేడారం తరలివచ్చే మహిళ భక్తులు మూటముల్లె, పిల్లాపాపలతొ ఉంటారని ఉచిత ప్రయాణాన్ని సమకూర్చినారు. ఈ విషయం ఉమ్మడివరంగల్ జిల్లాలోనే కాకుండా తెలంగాణా రాష్ట్రంలొ ఎక్కడినుంచి అయినా ఆర్టీసి బస్సులొ ఉచితంగా సుఖంగా ప్రయణించి దేవతలను దర్శనం చేసుకోవచ్చు. తల్లులకు నిలువెత్తు బంగారాన్ని మొక్కుబడులు సమర్పించు కోవచ్చును అని మంత్రి సీతక్క తెలిపారు. మేడారం మినీ జాతరకు నాలుగురోజులు మాత్రమే మిగిలింది. హన్మకొండ 2 డిపోనుంచి నేడు శనివారం బస్సు సర్వీసులను మేడారానికి ప్రారంభించినట్లు వరంగల్ ఆర్ఎం తెలిపారు. నేటి నుంచి హన్మకొండడిపో నుంచి మేడారానికి రోజుకు ఆరు టిప్పులు బస్సుసర్వీసులు నడుపుతున్నట్లు తెలిపారు ఆర్ ఏం తెలిపారు. 100 బస్సులు నడుపుతున్నారు. హనుమకొండ నుండి తాడ్వాయి మీదుగా మేడారం బస్సులు ఎల్లవేళల నడువనున్నాయి. భక్తులు ప్రవేటు వాహనాలలో వేగంగా వెళ్లి ప్రమాదాలను కొనితెచ్చుకోవద్దని సీతక్క ఈ సందర్భంగా సూచించారు. రేపటినుంచి ఫిబ్రవరి 16 దాక బస్సుసౌకర్యం ఉంది. బస్సులు గద్దెలవరకు వెల్లుతాయి. దర్సనంచేసుకుని, మళ్లీ అక్కడనే బస్సులు ఎక్కి స్వగ్రామాలకు చేరుకోవచ్చును. మినీ జాతరకు బస్సు ఉచితం హర్షమే!! మినీ మేడారం జాతరకు ఉచిత బస్సును ప్రభుత్వం కల్పించడం హర్షించదగ్గ విషయమేనని భక్తులు కొనియాడుతున్నారు. లక్షలాది మంది సందర్శించే పుణ్యక్షేత్రంలొ జరిగే జాతరకు ఉచిత బస్సులు కల్పించడం అభినందనీయం అంటున్నారు. అన్నిజిల్లాల నుంచి ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారు. రాష్టం నలుమూలల నుంచి బస్సుప్రయణం దోహద పడుతుంది. లక్షలాది మందిభక్తులకు వెసులుబాటు కలుగుతుంది.

## రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన సివిల్ సప్లయ్ అధికారులు



నర్సంపేట, ఫిబ్రవరి 8,మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్ర సివిల్ సప్లయ్ శాఖా ఆదేశానుసారం దేవేందర్ సింగ్ చౌహాన్. సివిల్ సప్లై అండ్ విజిలెన్స్ అండ్ టాస్క్ ఫోర్స్ శశిధర్ రాజ్ రిటైర్డ్ ఎస్పి అధ్వర్యంలో నర్సంపేట డివిజన్ లోని రైస్ మిల్లులను తనిఖీ చేసి వారికి తగు సూచనలు చేశారు, ఎవరైనా అవకతవకలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో నర్సంపేట ఇన్స్పెక్టర్ రమణమూర్తి, దుగ్గొండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి రమణ , నర్సంపేట ఎస్సలు రవికుమార్, అరుణ్ మరియు సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

## నర్సంపేట మండలం లో గుప్త నిధుల కోసం తవ్వకాలు



నర్సంపేట, ఫిబ్రవరి 8,మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట మండలం కమ్మపల్లి గ్రామంలో అర్ధరాత్రి రాయపురి కట్టయ్య ఇంటి వెనకాల పెరడులో కొంత మంది వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, ప్రభుత్వానికి తెలియ చేయకుండా గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపిన సంఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం తెలుసుకున్న నర్సంపేట మండల గిర్దవార్ మొహమ్మద్ రజాక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తవ్వకాలకు ఉపయోగించిన ఒక జెసిబి మరియు నిందితుల యొక్క కారు ,మూడు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మండల పరిదిలో ఎవరైన గుప్త నిధుల కొసా తవ్వకాలు చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్య తీసుకుంటామని టౌన్ సిఐ రమణమూర్తి తెలిపారు.

# రాష్ట్రంలో రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలన సాగిస్తున్నాడు



**నియోజకవర్గంలో అతి త్వరలో ఉప ఎన్నికలు రానున్నాయి**

**కుల గణనతో 25 లక్షల మంది బీసీలకు అన్యాయం చేశారు**

**కాంగ్రెస్ ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ 420 గానే మిగిలిపోయాయి**

**ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య**

స్టేషన్ ఘనపూర్,ఫిబ్రవరి 08,మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలన కొనసాగిస్తున్నాడని, నియోజకవర్గంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి తుగ్లక్ లా వ్యవహరిస్తున్నాడని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. శనివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో పోచంపల్లి మాట్లాడారు.గడిచిన 14 నెలల్లో రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు తిట్టిన తిట్లు తిట్టకుండా తిడుతున్నారని వ్యాఖ్యానించారు.ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చి డిసెంబర్ లో రైతులకు ఓకేదఫాలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి రైతులను మోసం చేశారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలన్నీ ఫోర్ ట్వంటీగానే మిగిలిపోయాయని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ చుట్టూ తిరుగుతూ కాలయాపన చేస్తున్నాడన్నారు. బీసీ కుల గణన పేరుతో 25 లక్షల మందికి అన్యాయం చేశారని పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణ చేయకపోవడంతో మంద మంద కృష్ణ మాదిగ లక్ష డప్పుల కార్యక్రమం చేపడుతామని ప్రకటించగానే భయపడిన రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రకటించడం జరిగిందన్నారు.కడియం శ్రీహరి తప్పులను సోషల్ మీడియాలో ఎత్తి చూపిన నియోజకవర్గ ఇంచార్జ్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డిపైఅక్రమ కేసులు పెట్టి స్టేషన్ ఘనపూర్ లో మరోతుగ్లక్ లా కడియం శ్రీహరి ప్రవర్తించి మనోజ్ రెడ్డి ని జైలులో పెట్టడం జరిగిందన్నారు. కడియంనియోజకవర్గ అభివృద్ధి కొరకు కాదని తన కూతురు భవిష్యత్తు కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.70 ఏళ్ల వయసులో మంచిపనులు చేయాలిని ఆనాడు లేదు కానీ ఈనాడు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తప్పులు జరిగాయని అనడం సిగ్గు చేటన్నారు.నీ అవినీతి భాగోతం అందరికి తెలుసునని ఇకనైనా కేసీఆర్,కేటీఆర్ ను విమర్శించడం మానుకోవాలని అన్నారు.నియోజకవర్గంలో త్వరలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఇక్కడ రాజయ్యను నిలబెట్టుకుని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ మాట్లాడుతూ కక్ష పూరితంగా మనోజ్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి బెయిల్ దొరకకుండా చేయడం జరిగిందన్నారు.కడియం శ్రీహరి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని గతంలో బక్క రాజేశ్వర్ రెడ్డిపై థర్డ్ డిగ్రీ ఉపయోగించడం జరిగిందన్నారు.

రాజకీయ దురుద్దేశ్యంతోనే కడియం శ్రీహరి కేసీఆర్ ను మోసం చేశాడనితెలిపారు.పార్టీ మరీనా కడియంకుక్కిన పేనుల పడి ఉండకుండా కేసీఆర్ ను తిట్టడం పనిగా పెట్టుకున్నారన్నారు. బీఆర్ ఎస్ పార్టీ టిక్కెట్ తో గెలిచిన ఆయనపదవికి రాజీనామా చేయకుండా కాంగ్రెస్ పార్టీలో చేరడం సిగ్గుచేటన్నారు.బీఆర్ఎస్ నాయకులపై అక్రమంగా ఎన్నికేసులు పెట్టినా భయపడేది లేదని పునరుద్ఘాటించారు.ఈ సమావేశంలో రాష్ట్ర వికలాంగుల ఛైర్మెన్ వాసుదేవ రెడ్డి, మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్,కర్ర సోమిరెడ్డి,మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్,మాజీ ఎంపీటీసీ కనకం స్వరూప గణేష్, మాజీ మార్కెట్ వైస్ ఛైర్మన్ చల్లా చందర్ రెడ్డి,మాలోతు రమేష్ నాయక్, మార్కెట్ మాజీ డైరెక్టర్ రంగు హరీష్,రాజన్ బాబు, జిల్లా నాయకులు ఆకుల కుమార్,పి. మహేందర్ రెడ్డి గుర్రం చిట్టిబాబు, గుర్రం శంకర్,గోవింద్ అశోక్,భూపతి రాజు యూత్ నాయకులు గుండె మల్లేష్,ఆకారపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టండి

**సిడిఎంఏ డాక్టర్ టి కె శ్రీదేవి**

**హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ**

**క్యాంపు కార్యాలయం నుండి హాజరైన**

**కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 08 ,మేజర్ న్యూస్ సూర్య: వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని సిడిఎంఏ డాక్టర్ టి కె శ్రీదేవి అన్నారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కమిషనర్లు అధికారులతో వేసవి లో తాగునీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి చేపట్టాల్సిన చర్యలపై హైదరాబాద్ సిడిఎంఏ కార్యాలయం నుండి ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో సి డి ఎం ఏ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో బల్దియా కార్యాలయం నుండి కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలో వేసవి కాలంలో నీటి ఎద్దడి ని ఎదుర్కోవడానికి తీసుకుంటున్న చర్యలను కమిషనర్ వివరిస్తూ నగరంలోని నీటి లభ్యత జరగని ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం జరిగిందని, వార్షిక నిర్వహణ (ప్రణాళికలో) భాగంగా నీటి సరఫరా జరగని ప్రాంతాలకు త్రాగునీటిని అందించడానికి లీకేజీలను అరికట్టడం నీటి సరఫరా పైపు లైన్ లకు దెబ్బతిన్న ప్రాంతాలలో మరమత్తులు చేపట్టడం నూతన పైప్ లైన్లను ఏర్పాటు చేయడానికి సంబంధించిన ప్రక్రియ టెండర్ దశలో ఉందని అది పూర్తికాగానే పనులు మొదలు పెట్టనున్నట్లు కమిషనర్ తెలిపారు కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ,ఈ ఈ సంతోష్ బాబు, సాంకేతిక నిపుణుడు హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి



ములుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 8 (మేజర్ న్యూస్): ప్రభుత్వ పథకాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రి సీతక్క కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ములుగు మండలంలోని ఇంచేర్ల ఎంఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అధ్యక్షతన శనివారం ములుగు, వెంకటాపూర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావే శానికి హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి అభివృద్ధి, సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు. నేను మంత్రి అయిన నాటి నుండి ఇప్పటి వరకు ములుగు నియోజక వర్గం లో సుమారు 30 కోట్ల సీడీఎఫ్ నిధులతో దళిత గిరిజన వాడల్లో సిసి రోడ్స్, డ్రైనేజీలు, కల్వర్టులు మంజూరు చెయ్యడం జరిగిందని, అదే విధంగా ములుగు నూతన బస్ స్టాండ్ ఏటూరునాగారం లో బస్ డిపో కు నిధులు 80 కోట్ల రూపాయలతో టూరిజం డెవలప్మెంట్ పంచాయితీ రాజ్ శాఖ నుండి బిటి రోడ్లకు సుమారుగా 310 కోట్ల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని, ఇలా అనేక రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా ద్రుష్టికి తీసుకురావాలిని సీతక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలకు అందు బాటులో ఉండాలని ఆదేశించారు. గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కానీ, ఎక్కడా మాట్లాడకూడదు



పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీట్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇవ్వడం జరుగుతుంది అని రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని, కోట్లు ఉన్న ఆసాములకు మాత్రం రైతు బంధు సాయం ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతికి దృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటగా ఉన్నట్లుందని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటిస్తేనే భవన నిర్మాణ అనుమతులు

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**హనుమకొండ వరంగల్ ప్రాంతాలలో**

**నిర్మాణాల అనుమతుల కోసం పరిశీలన**

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 08, మేజర్ న్యూస్ సూర్య: నిబంధనలు పాటిస్తేనే భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బల్దియా పరిధిలోని





హనుమకొండ వరంగల్ ప్రాంతాలలో నిర్మాణాల అనుమతుల మంజూరు కోసం దరఖాస్తులు సమర్పించిన నేపథ్యం లో కమిషనర్ క్షేత్ర స్థాయి లో పర్యటించి పరిశీలించారు. భవన నిర్మాణ అనుమతుల కోసం హన్మకొండ పరిధి లో హంటర్ రోడ్, కాకతీయ యునివర్సిటీ సమీపం లోగల శ్రీ సాయినగర్ కాలనీ వరంగల్ పరిధి మెట్ల బావి ఆరేపల్లి ప్రాంతాలలో కమిషనర్ పర్యటించి కొలతలు వేసి పరిశీలించారు..ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగరవాసులు భవన నిర్మాణాలు చేపట్టడానికి



టిజీ-బిపాస్ ద్వారా అనుమతుల జారీ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, వారు నమోదు చేసిన వివరాలు సరి పోల్చుకొని వాస్తవ సమాచారం నమోదు జరిగిందో లేదో తెలుసుకొని చట్టం లో పేర్కొన్న నిబంధనల మేరకు నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తే, బడా భవన నిర్మాణాలకు అక్యుపెన్స్ సర్టిఫికెట్ తో పాటు నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడెకర్ , ఏసీపీ రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బందికి నియామక ఉత్తర్వులు జారీ చేయాలి



## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 08 మేజర్ న్యూస్: గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి నియామక ఉత్తర్వులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో గ్రామ పంచాయతి, మండల, జిల్లా ప్రజా పరిషత్తు ఎన్నికలు నిర్వహణకు సిబ్బంది నియామకం, శిక్షణా కార్యక్రమాలు నిర్వహణ తదితర అంశాలపై రెవెన్యూ, పంచాయతి రాజ్, మాస్టర్ ట్రైనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా సాగేందుకు అవసరమైన సిబ్బంది నియామకం చేపట్టి, వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించుటకు సిబ్బందికి శిక్షణ అత్యంత కీలకమని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఉద్యోగి తన బాధ్యతలను సమగ్రంగా అర్థం చేసుకుని, సక్రమంగా విధులు నిర్వహించడానికి శిక్షణ కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని తెలిపారు. ఎన్నికల విధులకు అవసరమైన సిబ్బందిని సకాలంలో నియమించి, వారికి విధుల నిర్వహణ ప్రక్రియపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలను వివరించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు భూపాలపల్లి, కాటారం డివిజన్ల వారిగా షెడ్యూల్ తయారు చేయాలని పేర్కొన్నారు.

ఎన్నికలు నిర్వహణపై సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని, అపుడే ఎన్నికలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, భూపాలపల్లి ఆర్డీఓ రవి, అన్ని మండలాల ఎంపీడీఓలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.



# కోట చెరువు శుద్ధికరణ పనులు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ఇరిగేషన్,బల్దీయా, రెవెన్యూ అధికారుల తో

### కోట చెరువు పై సమీక్ష సమావేశం

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి8 మేజర్ న్యూస్ (సూర్య): నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్ జీ టి) ఆదేశాల మేరకు కోట చెరువు శుద్దీకరణ కు చేపట్టిన చర్యల గురించి శనివారం కలెక్టరేట్ విసి కాన్ఫరెన్స్ హాల్లో ఇరిగేషన్ బల్దియా రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కలెక్టర్ డా. సత్య శారద సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ నగరంలోని కోట చెరువు లో వ్యర్థాలు తొలగింపు ప్రక్రియ చేపట్టాలని జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశించడం జరిగిందని తెలిపారు.ఈ మేరకు కోట చెరువు సుందరికరణ, ఫెన్సింగ్,ఎఫ్ టి ఎల్ హద్దుల ఏర్పాటు, బండ్ బలోపేతం కొరకు తీసుకొన్న చర్యలపై ఈ నెల 25 న విచారణ జరుగనున్న నేపథ్యంలో కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకొని నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయ లక్ష్మి, జిల్లా ఇరిగేషన్ అధికారి శంకర్,ఆర్ డి ఓ సత్యపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిల్వ చేసిన ఆహార పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో విద్యార్థులకు వడ్డించకూడదు

### వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

గూడూరు ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్( సూర్య ): నిలువ చేసిన ఆహార పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో విద్యార్థులకు వడ్డించకూడదని జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారుశనివారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మండల కేంద్రంలో ఉన్న కేజీవీబీ, ఆశ్రమ బాయ్స్, బాలికలు పాఠశాల గూడూరు, లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా వసతి గృహంలోని పరిసరాలను పరిశీలిస్తూ విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను సంబంధిత వార్డెన్ లను అడిగి తెలుసుకున్నారు విద్యార్థిని విద్యార్థులను భోజనం అందిస్తున్న చర్యలను వారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు, అనంతరం ఆయన మాట్లాడుతూ హాస్టల్ల వార్డెన్లు పక్కాగా మెనూ ను పాటిస్తూ నాణ్యమైన రుచికరమైన ఆహారము విద్యార్థులకు వెంట వెంటనే అందించాలని సంబంధిత హాస్టల్ వార్డెన్ లకు ఆదేశాలు జారీ చేశారు నిల్వచేసిన ఆహార పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో పిల్లలకు వడ్డించకూడదని పిల్లలకు విద్య బోధనలు షెడ్యూల్ ప్రకారము సిలబస్ ద్వారా అందించాలని ఉత్తమ ఫలితాలు సాధించుటకు చర్యలు తీసుకోవాలని ప్రతి విద్యార్థి యొక్క స్థితి గతులను నిత్యం గమనిస్తూ ఉండాలని షెడ్యూల్ ప్రకారము వారి యొక్క





ఆరోగ్య వివరాలను నమోదు చేస్తూ వార్డెన్లు ప్రిన్సిపల్ లు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నిత్యం పిల్లలకు అందుబాటులో ఉంటూ విద్యాబోధనలు అందిస్తూ వారి స్థితిగతులను గమనిస్తూ వసతి గృహాలలోని పరిసరాలను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుకుంటూ సానిటేషన్ చేయాలని తెలిపారు, ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో స్వయంగా మాట్లాడుతూ వారికి అందుతున్న సేవల గురించి భోజనం విద్య తదితర అంశాలపై వివరాలను విద్యార్థిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ప్రత్యేక అధికారులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నిత్యం వసతి గృహాలను తనిఖీ చేస్తూ ఉండాలని వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు ఈ ఆకస్మిక పర్యటనలో సంబంధిత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ సిబ్బంది ఉన్నారు.





## క్రీడాకారులు భవిష్యత్తు లో గొప్ప స్థాయికి చేరాలి

**క్రీడలు మంచి ఆరోగ్యాన్ని ఉల్లాసాన్ని కలిగిస్తాయి: చింత అన్వేష్**

**నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్,సిఐ రామకృష్ణ**



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి8 మేజర్ న్యూస్ (సూర్య): క్రీడాకారులు భవిష్యత్తు లో గొప్ప స్థాయికి చేరుకోవాలని వరంగల్ జిల్లా ఓ సిటీ మైదానంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్,వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ హాజరై అన్నారు. యువజన క్రీడ ఉత్సవాల్లో భాగంగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు.వాలీబాల్ పురుషుల విభాగంలో గీసుకొండ మొదటి బహుమతి ప్రధానం చేశారు.కబడ్డీ మహిళా విభాగంలో భాగంగా నర్సంపేట మొదటి బహుమతి రాగా రెండో బహుమతి గీసుకొండ రావడం జరిగింది.రన్నింగ్, షటిల్ సింగిల్ నర్సంపేట కు రావడం జరిగింది. అనంతరం యువతను ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని మానసిక ఉల్లాసానికి క్రీడలో ఎంతగానో ఉపయోగపడతాయని యువత గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని క్రీడల్లో రాణించిన వ్యక్తులను స్ఫూర్తిదాయకంగా తీసుకొని భవిష్యత్తులో గొప్ప స్థాయికి వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్,పి ఈ టి లు జలగం రఘువీర్, శ్రీనివాస్, భాష సమ్మయ్య సుభద్రా సురేష్, భిక్షపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ రవాణా శాఖ పై ప్రభుత్వం ఫోకస్

**వరంగల్ డిటిఓ లక్ష్మి సస్పెండ్**

**వరంగల్ ఇంచార్జ్ డిటిఓ గా శోభన్ కుమార్**



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి8 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ రవాణా శాఖ పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టి అక్రమార్కుల పై ఉక్కు పాదం మోపుతుంది.అస్తులకు మించి విలువైన ఆస్తుల ను కల్గివున్నారని డీటీసీ శ్రీనివాస్ ఇళ్ళల్లో ఏసీబీ దాడులు చేసి లెక్కలేని అక్రమ సంపాదన ను పోగు చేసుకున్న కోట్ల రూపాయలను,విలువైన కార్లు, విదేశీ మధ్యం ఆస్తుల ను ఎసిబి అధికారులు వెలికి తీసి అరెస్టు చేశారు.అది మరవక ముందే వెనువెంటనే వరంగల్ రవాణా శాఖ పై ఫోకస్ పెట్టి డిటిఓ గంధం లక్ష్మి ని సస్పెండ్ చేస్తు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వరంగల్ రవాణా శాఖ లో ఎం వి ఐ గా విధులు నిర్వహిస్తు శోభన్ బాబును వరంగల్ ఇంచార్జీ డిటిఓ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజ్ తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 8,మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ బాయ్స్ వసతి గృహంను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక పరిసరాలను గమనిస్తూ విద్యార్థులకు





అందిస్తున్న భోజనమును రుచి చూశారు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం స్వచ్ఛమైన నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట స్థానిక ఎమ్మార్వో భగవాన్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఉన్నారు.

# వరంగల్ ఏసీబీ కోర్టులో డీటీసీ శ్రీనివాస్ రిమాండ్

**ఆధారాలతో ఏసీబీకి దొరికిన డీటీసీ శ్రీనివాస్**

**రాష్ట్ర వ్యాప్తంగా తన విల్లాలు, బంధువులు,సొంత జిల్లాలో సోదాలు**

**విలువైన డాక్యుమెంట్స్,కోట్ల విలువైన ఆస్తులు**

హనుమకొండ , ఫిబ్రవరి 08 ,మేజర్ న్యూస్ సూర్య: ఉమ్మడి వరంగల్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్(డీటీసీ) డాక్టర్ పుప్పాల శ్రీనివాస్పై అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ)పై కేసు నమోదు చేసింది.కాగా శనివారం వరంగల్ ఎసిబి కోర్టులో ఆయనను రిమాండ్ చేశారు.ఆదాయానికి మించిన ఆస్తులున్నట్లుగా గుర్తించిన అధికారులు ఈమేరకు కేసు నమోదు చేశారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై హన్మకొండ పలివేల్పులలోని శ్రీనివాస్ నివాసంతో పాటు ఆయన బంధువుల ఇళ్లలో ఏసీబీ బృందాలు శుక్రవారం ఉదయం 6గంటల నుంచి అర్ధరాత్రి వరకు సోదాలు నిర్వహించారు. ఏకకాలంలో హనుమకొండలోని ఆయన నివాసంతో పాటు భీమారంలోని ఆర్టీఏ కార్యాలయం, హైదరాబాద్లోని సొంతి ఇళ్లు,అలాగే స్వస్థలం జగిత్యాలతోపాటు కరీంనగర్లోని బంధువుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో హైదరాబాద్లోని విల్లాలతో పాటు పలు ఆస్తులకు సంబంధించిన పత్రాలను కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సోదాల్లో దాదాపు రూ.5లక్షల విలువ చేసే ఫారిన్ లిక్కర్ను కూడా గుర్తించినట్లుగా వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఒక ప్రకటనలో తెలిపారు.అక్రమ ఆస్తులు కలిగి ఉన్నట్లుగా ప్రాథమిక నిర్ధారణ తర్వాత శ్రీనివాస్ను అరెస్టు చేశారు. సుమారు 10 గంటలపాటు ఆయనను విచారించారు. ఇంట్లోని పలు దస్తావేజులు పరిశీలించిన తర్వాత హసన్ పర్తి మండలం చింతగట్టు క్యాంపులోని జిల్లా రవాణాశాఖ కార్యాలయానికి తీసుకుని వచ్చి పలు అంశాలపై సమాచారాన్ని సేకరించారు. అనంతరం తిరిగి ఆయనను ఇంటికి తీసుకెళ్లారు. శుక్రవారం అర్ధరాత్రి వరకు సోదాలు కొనసాగాయి. ఈమేరకు శనివారం వరంగల్ ఏసీబీ కోర్టులో శ్రీనివాస్ను రిమాండ్ చేశారు. ఈ కేసులో విచారణను ఇంకా లోతుగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. విచారణ వివరాలను స్వయంగా ఏసీబీ డీజీపీ వెల్లడించనున్నట్లు కూడా ప్రకటనలో స్పష్టం చేశారు.

### భారీగా ఆస్తుల గుర్తించిన అధికారులు..

గత ఏడాది ఫిబ్రవరిలో వరంగల్ డీటీసీగా బాధ్యతలు స్వీకరిం చిన డా.పుప్పాల శ్రీనివాస్ అంతకుముందు ఆదిలాబాద్, హైదరాబాద్లో పని చేశారు. ఈ క్రమంలోనే భారీగా అక్రమాస్తులు కూడబెట్టినట్లు ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు అధికారులు సోదాలు నిర్వహించారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం డీటీసీ అక్రమాస్తుల విలువ సుమారు రూ.4.5 కోట్ల వరకు ఉండగా బయట మార్కెట్ వ్యాల్యూ ప్రకారం వాటి విలువ రూ.15 కోట్లకుపైగానే ఉంటుందని అంచన ఇందులో ఐదు వేర్వేరు ప్రాంతాల్లో 15 ఎకరాలకు పైగా వ్యవసాయ భూమితో పాటు 16 ఓపెన్ ప్లాట్లు ఉన్నాయి. వాటితో పాటు 23 విదేశీ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. శ్రీనివాస్, ఆయన కుటుంబ సభ్యుల పేరున ఉన్న బ్యాంక్ లాకర్లు ఓపెన్ చేయాల్సి ఉంది. దీంతో శనివారం కూడా డీటీసీ పుప్పాల శ్రీనివాస్పై విచారణ కొనసాగిస్తున్నారు.

# పిల్లలు ఒత్తిడి నుండి తట్టుకోవడానికి స్ఫూర్తి కార్యక్రమం ఎంతో ఉపయోగ పడుతుంది

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఖానాపూర్, ఫిబ్రవరి 08, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు జిల్లాలో మొట్టమొదటిసారిగా వినూత్న రీతిలో స్ఫూర్తి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.అందులో భాగంగా వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలలో మరియు వసతి గృహాల బాల బాలికలు కోసం శనివారం స్ఫూర్తి కార్యక్రమాలను నిర్వహించారు. పిల్లలకు ఎదురయ్యే సమస్యలు పోటీ తత్వం, అడ్డంకులు, సవాళ్లు, అనుకోని పరి





స్థితులు , ఒత్తిడీలు, ఎత్తుగడలు, సమయస్ఫూర్తి తదితర అంశాలపై ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకోవడానికి విద్యార్థులకు తోడ్పడుతుందని అన్నారు. యూనిసెఫ్, యునెస్కో, డబ్ల్యూహెచ్ఓ, ప్రపంచ ఆరోగ్య సంస్థ బాల బాలికల జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొనుటకు ఈ స్ఫూర్తి కార్యక్రమంలో రూపొందించిన అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని దశల వారిగా జిల్లాలోని అన్ని మండలాల్లో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, మండల ప్రత్యేక అధికారులు,ఆయా పాఠశాలల వసతి గృహాల ప్రిన్సిపాల్ లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# రైతులు డిజిటల్ క్రాప్ సర్వేలో పంటలు నమోదు చేసుకోవాలి

### గీసుగొండ మండల వ్యవసాయాధికారి : పి.హరిప్రసాద్ బాబు

గీసుగొండ ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని గీసుగొండ: వంచనగిరి,మొగిలిచర్ల గ్రామాలలో ప్రారంభమైన డిజిటల్ క్రాప్ సర్వేను మండల వ్యవసాయ అధికారి పి.హరి ప్రసాద్ బాబు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాసంగి నుండి రైతుల పంట పొలాలను పరిశీలించి డి.స్.సి యాప్ ద్వారా లొకేషన్ నుండి పంటలను నమోదు చేసే ప్రక్రియ వ్యవసాయ శాఖ ప్రారంభించిదని, రైతులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని వారు వేసిన పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులకు క్షేత్రస్థాయిలో చూపించి నమోదు చేసుకోవాలని సూచించారు.ఒక్కొక్క క్లస్టర్ లో 1800 నుండి 2000 ఎకరాల వరకు (ఈ డిజిటల్ క్రాప్ సర్వేలో) పంటల నమోదు ఫోటో క్యాప్చర్ ద్వారా చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తో పాటు ఏఈవోలు మొగిలిచర్ల క్లస్టర్ లో సంపత్, గీసుకొండ క్లస్టర్ లో రజిని,ధర్మారం క్లస్టర్ లో కావ్య,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# క్రీడల్లో సత్తా చాటిన 5వ బెటాలియన్ పోలీసులు



### తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీల్లో ద్వితీయ స్థానం

గోవిందరావుపేట, ఫిబ్రవరి 8 (మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని ఐదవ బెటాలియన్ పోలీసులు రాష్ట్ర స్థాయిలో సత్తా చాటి ద్వితీయ స్థానంలో నిలిచారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో జరిగిన 3వ రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీల్లో భాగంగా గోవిందరావుపేట మండలం చల్వాయి కేంద్రంగా ఉన్న 5వ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్ సిబ్బంది గౌరవ తెలంగాణ పోలీస్ డిజిపి చేతుల ద్వితీయ స్థానంలో ఛాంపియన్స్ గా నిలిచి వివిధ క్రీడల్లో గాను 25 మిడిల్ అందుకోవడం జరిగింది. ఇట్టి పోటీలో గెలుపొందిన విజేతలను కమాండెంట్ కే. సుబ్రహ్మణ్యం అభినందించడం జరిగింది. విధుల్లోనే కాకుండా క్రీడల్లోనూ టీజీఎస్పీ బెటాలియన్ వ్యవస్థ ముందంజలో ఉండడం హర్షనీయమని కమాండ్ ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ వేణుగోపాల్, జే.ఏ సద్దాం హుస్సేన్, క్రీడా విజేతలు పాల్గొన్నారు

# వయో వృద్ధులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి

### డిఆర్వో వై. వి.గణేష్



హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 08, మేజర్ న్యూస్ సూర్య: వయో వృద్ధులకు తగిన ప్రాధాన్యతను తప్పని సరిగా ఇవ్వాలని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాస్థాయి వయోవృద్ధుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్ మాట్లాడుతూ వయోవృద్ధులను గౌరవించడం, వారి సంక్షేమం కోసం జిల్లా అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో వయోవృద్ధులను ప్రాధాన్యత, ప్రత్యేక సేవలను అందించాలన్నారు. ప్రతి గురువారం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వయోవృద్ధుల కోసం ప్రత్యేక ఓపీ సేవలను అందించాలన్నారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించేట పుడు వయోవృద్ధులకు కేటాయించిన సీట్లలో వారే కూర్చునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బ్యాంకులలో కూడా వయోవృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్ , ప్రాధాన్యతతో కూడిన సేవలను అందించాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ క్షమా దేశ్ పాండే మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం -2007 పై ప్రత్యేక అవగాహన సదస్సులను జిల్లా మండల స్థాయిలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వయోవృద్ధుల కోసం ఉచిత న్యాయ సేవలను సంస్థ ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి, జిల్లా ఆసుపత్రుల నిర్వహణ అధికారి డాక్టర్ గౌతమ్ చౌహన్, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ ఇక్తార్ అహ్మద్, ఫీల్ రెస్పాన్స్ ఆఫీసర్ రవి కృష్ణ, వయోవృద్ధుల జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ అనితారెడ్డి, తీరాల యుగేందర్ దామెర నరసయ్య కొండ బత్తుల రాజేందర్ పాల్గొన్నారు.

# పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలి




### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఫిబ్రవరి 08 మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చైర్పర్సన్ హోదాలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ లతో కలిసి జిల్లా పర్యాటక ప్రమోషన్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను పర్యాటక రంగం అభివృద్ధి చెంద డానికి అనేక అవకాశాలు కలవని, ఆ దిశగా పర్యాటక ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం వలన పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. జిల్లాలోని మొగిలిచర్ల గ్రామంలో ఏకవీర దేవాలయాన్ని ప్రణాళిక బద్ధంగా పునరుద్ధరణ చేసి యునెస్కో లో గుర్తింపు



పొందే స్థాయికి తీసుక రావాలన్నారు. దీనికిగాను రెవెన్యూ, పురావస్తు శాఖ, కూడా అధికారులు, చరిత్రకారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏకవీర దేవాల యం పునరుద్ధరణకు చెప్పట్టాల్సిన పనులు, కావలసిన నిధులపై సవివరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.దేవాలయ ప్రాంతాన్ని రెవిన్యూ శాఖ హద్దులను ఏర్పాటు చేసినందున చెట్లతో గ్రీన్ ప్రహరీని ఏర్పాటు చేయాలని, ఆ ప్రాంతాన్ని చదును చేసి, పురాతన బావిని పరిశు భ్రం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఏకవీర దేవా లయం సమీపంలో ఉన్న ప్రాశస్త్యం గల వివిధ రకాల 55 శిల్పాలను దేవాలయ ప్రాంగణంలోకి తరలించి శిల్పాల పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో గల 20 ప్రాంతాలలో ఐదు ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి నిధుల మంజూరి కొరకు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. పాకాలలో బోటింగ్, బట్టర్ ఫ్లయ్ పార్క్, కాటేజ్ లు ఏర్పాటు చేసి ఇప్పటికే ఎకో టూరిజం గా అభివృద్ధి చేయడం జరిగిందని, వివిధ రకాల పక్షులతో ప్రత్యేకంగా పక్షుల పార్క్, పురావస్తు శాఖ మ్యూజియం కూడా ఏర్పాటు చేసి మరింత బలోపేతానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం పర్యాటక రంగం ప్రోత్సహిస్తున్న హోమ్ స్టేలో భాగంగా పాకాల సమీపంలో కోయ తెగ ఉన్న గ్రామాన్ని గుర్తించాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో శిల్పారామం ఏర్పాటు 3 నుండి 5 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రతి పర్యాటక ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కార్యాచరణ రూపొందించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కళాశాలలో ఏర్పాటు చేసిన సుమారు 500 యువ టూరిజమ్ క్లబ్ లకు పర్యాటక రంగ అభివృద్ధి దిశగా అవగాహన కల్పించాలని తెలిపారు. సమావేశంలో ఇంటాక్ట్ కో కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావు, రెవెన్యూ, పురావస్తు, దేవాదాయ, అటవీ, గిరిజన సంక్షేమ , జి డబ్ల్యూ ఎం సి, శాఖల అధికారులు, చరిత్రకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ కోటపై కాషాయ జెండా

### పరకాల లో బిజెపి శ్రేణుల సంబరాలు

### తెలంగాణలో బిజెపి జెండా ఎగరడం ఖాయం



పరకాల, ఫిబ్రవరి 08, మేజర్ న్యూస్: పరకాలఢిల్లీ కోటపై కాషాయ జెండా ఎగరడంతో పరకాల పట్టణంలో బిజెపి నాయకులు ఘనంగా సంబరాలు జరుపుకు న్నారు. శనివారం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ అత్యధిక మెజార్టీ సాధించటంతో పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొన్నారు. పరకాల పట్టణంలోని బస్టాండ్ కూడలి వద్ద బాణ సంచ కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కాళి ప్రసాద్ మాట్లాడుతూ దేశం లోని అత్యధిక ప్రాంతాలలో బిజెపి పార్టీ విజయం సాధించిందని రాబోయే ఎన్నికలలో తెలంగాణ ప్రాంతంలో కాషా జెండా ఎగరడం ఖాయమని అన్నారు. నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలే బిజెపిని గెలిపిస్తున్నాయని గుర్తు చేశారు. కార్యక్రమంలోపరకాల రూరల్ అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ ,నడికుడ మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్ , మాజీ కౌన్సిలర్లు ఆర్ పి జయంత్ లాల్ , బెజ్జంకి పూర్ణ చారి, కొలనుపాక భద్రయ్య, చందుపట్ల రాజేందర్ రెడ్డి, దగ్గు విజేందర్ రావు , సిరంగి సతీష్ కుమార్, కుక్కల విజయ్ ,సంగ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి ,సీనియర్ నాయకులు మార్త బిక్షపతి మార్త రాజభద్రయ్య బండి రవి, భాస్కరాచారి ,ఆకుల రాంబాబు ,రాజవీరు, రాజిరెడ్డి ,మహిళ నాయకురాలు వేనిశెట్టి శారద, ఆర్పి సంగీత ,మేకల కోమల ,పరకాల పట్టణ పరకాల రూరల్ , నడి కూడ మండల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.







# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### కుంభాభిషేకం సందర్భంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి

### అధికారులు సమన్వయంతో పని చేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 08 మేజర్ న్యూస్: కాళేశ్వర శ్రీ ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం జరుగనున్న మహా కుంభాభిషేకం చివరి రోజు మహోత్సవానికి భక్తులు భారీ సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భక్తుల రద్దీ దృష్ట్యా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా విధులు కేటాయించిన అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా ఉదయం 6 గంటల వరకు హాజరై, తమ విధులను నిర్వర్తించాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. 9వ తేదీ ఆదివారంఉదయం 7.30 గంటల నుండి 10 గంటల వరకు ప్రాత:సూక్త మంత్ర పఠనం, ప్రాత:కాల పూజలు, రుద్రహవనము, జయాదులు, బలిప్రధానము, మహా పూర్ణాహుతి ఉంటుందని, 10.42 నిమిషాలకు మహా కుంభాభిషేకం, హారతి, మంత్ర పుష్పం, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వినియోగములు అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమర్థంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. భక్తులు గోదావరిలో కి స్నానాలకు వెళ్ళొద్దని, ఏర్పాటు చేసిన పంపుల వద్ద. మాత్రమే పుణ్య స్నానాలు ఆచరించాలని సూచించారు. గజ ఈతగాళ్ళు నిరంతర గస్తీ నిర్వహించాలని, భక్తులు గోదావరిలోకి స్నానాలకు వెళ్లకుండా నియంత్రించాలని అధికారులను ఆదేశించారు.భక్తులు జిల్లా యంత్రాంగం సలహాలు సూచనలు పాటించాలని ఏదైనా ఇబ్బంది ఎదుర్కొంటే వెంటనే సహాయ శిబిరాలను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

## మహా కుంభాభిషేక మహోత్సవాలకు మంత్రులు



కాళేశ్వరం ఫిబ్రవరి 8 ( మేజర్ న్యూస్ సూర్య):కాళేశ్వరం దేవస్థానంలో జరిగే మహా కుంభాభిషేకం మహోత్సవాలలో పాల్గొనేందుకు ఆదివారం ముగ్గురు మంత్రులు ఎంపీ రానున్నట్లు సమాచారం. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎలక్షన్ కమీషన్ అనుమతితో మంథని శాసనసభ్యులు, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, దేవదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ రానున్నారని అధికార వర్గాల ద్వారా తెలిసింది.

## చింతం సదానందంను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్



గీసుగొండ ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ (సూర్య)గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామానికి చెందిన ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం గారి తల్లి వెంకటలక్ష్మి ఇటీవల మృతిచెందారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ వెంకటలక్ష్మి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, సదానందంను పరామర్శించారు.ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్



గణపురం రూరల్ ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ సూర్య:8 ఇంక్ లైన్ మైన్ ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులకు వారి ఇళ్లకు వెళ్లి సింగరేణి అధికారులు యూనియన్ నాయకులు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. విధులకు గైర్హాజరు అవుతున్న కారణంగా వారిని కౌన్సిలింగ్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. జనవరి నెలలో 10 కంటే తక్కువ మస్టర్లు ఉన్న ఉద్యోగులను గుర్తించి మొత్తం 126 మంది ఉద్యోగుల జాబితా రూపొందించింది దశల వారీగా వారి ఇళ్లకు వెళ్లి కౌన్సిలింగ్ చేస్తున్నారు ఈ క్రమంలో నేడు 31 మంది ఉద్యోగుల ఇళ్లను సందర్శించి, విధుల్లో క్రమశిక్షణ పాటించడం, సంస్థ లక్ష్యాలను చేరుకోవడం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మైన్ సంక్షేమ అధికారి సాయికృష్ణ యూనియన్ నాయకులు శ్రీకాంత్ రాజేష్ పాల్గొన్నారు.

# స్మార్ట్ బోధనపై ఉపాధ్యాయులకు శిక్షణ




### బోధనలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ కీలకపాత్ర

### స్మార్ట్ బోధనతో పాఠాలు సులభతరం

### అకాడమిక్ మానిటరింగ్ అధికారి - సుజన్ తేజ

గీసుగొండ ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ (సూర్య):యానిమేటెడ్ వీడియో పాటలు, పుస్తక లైబ్రరీ,పాఠ్య పుస్తకాలతో కూడిన ఇంటరాక్టివ్ పాఠాలతో విద్యార్థులకు సులభరీతిలో విద్యార్థులకు పాటలు బోధించవచ్చని అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్ తేజ అన్నారు.శనివారం వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల ల్లో పనిచేస్తున్న తెలుగు,హిందీ,ఇంగ్లీష్ ,ఉర్దూ బోధిస్తున్న ఉపాధ్యాయులకు 'ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్' ను ఉపయోగించే విధానంపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మారంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్ తేజ హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన బోధనతోపాటు,సులభంగా విభిన్నమైన పద్ధతులలో బోధనను సులభతరం చేయడంలో 'ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్'కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు.యానిమేటెడ్ వీడియో పాటలు, పుస్తక లైబ్రరీ,పాఠ్య పుస్తకాలతో కూడిన ఇంటరాక్టివ్ పాఠాలతో అనేక రకాల బహుళ కేటగిరి సమాచారం వినియోగానికి వీలుందని అన్నారు.ఐ ఫ్ పి చానల్స్ ఉపయోగించి ఉపాధ్యాయులు తమ పాఠాలను మెరుగుగా బోధించాలని అన్నారు. ఐ ఫ్ పి ప్యానల్ లోనిఓ.పి.ఎస్,ఆండ్రాయిడ్ పద్ధతులను తరగతి గదిలో ఎలా ఉపయోగించాలో,తెలుగు ఇంగ్లీష్ భాషాంశాలను పిల్లలకు సులభరీతిలో ఏ విధంగా బోధించవచ్చో తెలిపారు.కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు సాగర్,అంజయ్య,పూల శ్రీనివాస్,గౌస్ పాషా,మహేశ్వర్, మండల విద్యాశాఖ అధికారి సాంబయ్య,ఉపాధ్యాయులు,సిఆర్పిలు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి ఎర్రబెల్లి గురుంచి మాట్లాడే అర్హత సుధీర్ రెడ్డి కి లేదు

రాయపర్తి ఫిబ్రవరి8(మేజర్ న్యూస్ సూర్య) : మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై తప్పుడు మాటలు మాట్లాడే అర్హత బిల్లా సుధీర్ రెడ్డి కి లేదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్ని రోజులు దయన్న పక్కన ఉన్నావనే నీకు మర్యాద ఇచ్చాము తప్ప నువ్వు రాయపర్తి మండలానికి ఒరగబెట్టింది ఎంలేదని అన్నారు.బ్లాక్ మెయిల్ రాజకీయాలు బెదిరింపు రాజకీయాలు తప్ప నీకు ఎం తెలుసనీ అన్నారు.మచ్చలేని నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు. ఇకనైనా నీ స్థాయి ఏమిటో తెలుసుకొని మర్యాదగా ప్రవర్తించాలని హితవు పలికారు ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ అధికార ప్రతినిధి ₹తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రాౘందర్, రాయపర్తి గ్రామ ప్రధాన కార్యదర్శి చందు రాము, మండల పార్టీ నాయకులు భాషబోయిన సుధాకర్, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, చిన్నల ఉప్పలయ్య, మఠ్రి వెంకటేశం, చిన్నల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల కదలికల పై నిఘా పెట్టాలి

### ఎయస్పి ఎటూరునాగరం



వాజేడు ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ ను ఏటూరు నాగారం ఎ .యస్. పి శివమ్ ఉపాధ్యాయ పరిశీలించారు. నిరంతరం మావోయిస్టుల కదలికల పై నిఘా పెట్టాలని, అంతేగాకుండా గంజాయి నాటు సారా ,కోడి పందాలు వంటి వాటికీ బానిసలు కాకుండా ప్రజల్లో చైతన్య కల్పించాలని సూచించారు. సి ఆర్ పి ఎఫ్ గార్డులను పరిశీలించి సిఆర్పిఎఫ్ డిఎస్పీతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ పేరూరు ఎస్సై భూటాన్ కృష్ణ ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు



# విద్యార్థులు జీవితంలో అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ అర్బన్, ఫిబ్రవరి 08 ,మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు జీవితంలో అనుకున్నా లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. శనివారం, జిల్లా కేంద్రంలోని ధర్మకంచలోని రైల్వే ట్రాక్ పరిధిలో గల ఎస్సీ బాలుర వసతి గృహాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వసతి గృహంలోని సరుకుల నిల్వ గదిని, వంట గది, సిబ్బంది, విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను, డార్మిటరీ, భోజన శాల, మూత్ర శాలలను తనిఖీ చేసి, బాలురకు కల్పిస్తున్న వసతి సదుపాయాలపై ఆరా తీశారు.ఈ క్రమంలో వసతి గృహ నిర్వహణ తీరుపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిత్యం వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, దోమల బెడద లేకుండా పరిసరాల్లో ఫాగింగ్ చేయించాలని, వంట గదిలో శుభ్రత చర్యలు చేపట్టాలని, నాసిరకం, గడువు తేదీ ముగిసిన పదార్థాలను వినియోగించ కూడదన్నారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన రుచికరమైన పోషకాహారం, శుద్ధమైన తాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని వార్డెన్ కు సూచించారు.అలాగే విద్యార్థులతో మమేకమై ముచ్చటిస్తూ వసతులు, ఆహారం, విద్యా బోధన వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించగా, ఇచ్చిన సరైన సమాధానాలకు ఆశ్చర్యచకితుడై, విద్యార్థుల తెలివి తేటలను అభినందించారు.జీవితంలో ఒక ఆశయం ఉండడం ఎంత ముఖ్యమో, గెలుపోటములు ఎలాఉంటాయో వంటి విషయాలను విద్యార్థులతోపంచుకున్నారు. వారంతా మంచిగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని, అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని, తమ తల్లిదండ్రులను కూడా గర్వించే స్థాయికి తీసుకెళ్లాలని అదనపు కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు.తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట డీఎస్సీడీఓ విక్రమ్, ఎస్డబ్ల్యూఓ అనిల్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







## ఐసిడిఎస్ వెంకటాపురం సూపర్వైజర్ మరియు

# డి.డబ్ల్యు.ఓ పై క్షేత్ర స్థాయి విచారణ జరపాలి

### ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్

వెంకటాపురం ఫిబ్రవరి 08 మేజర్ న్యూస్ సూర్య : వెంకటాపురం, ఐసిడి ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వాడి కేంద్రాలలో,విధి విధానాలపై పర్యవేక్షణ, బిల్లులపై క్షేత్రస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ డిమాండ్ చేశారుము లుగుజిల్లావెంకటాపురం మండలంశాంతి నగర్ గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఐసిడిఎస్ వెంకటాపురం సిడిపిఓ ధనలక్ష్మి చెయ్యి కోసుకొని ఆత్మహత్యాయత్నం కారణం అయినా సూపర్వైజర్ మరియు డి డబ్ల్యు ఓ పై క్షేత్ర స్థాయి జిల్లా కలెక్టర్ విచారణ జరపాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగి నిరోజులు అవుతున్నప్పటికీ ఉన్నతాధికారులు విచారణ పేరుతో పంపిస్తే విచారణ చేసే అధికారులు గుట్టు చప్పుడు కాకుండా వారికి నచ్చిన వారితో సమావేశం ఏర్పాటు చేసుకొని వెళ్ళి పో యినట్లు తెలుస్తుంది అంతే తప్ప కారకులైన అధికారులపై ఎటువంటి వేటు వేయకపోవడం బాధాకరం అన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన జిల్లా అధికారి సూపర్వైజర్ కొందరి అంగన్వాడి టీచర్ల వల్లే ఆమె ఆత్మ హత్య ప్రయత్నం చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి వారిని విధుల నుండి తొలగించాలని కోరారు. వెంకటాపురం ప్రాజెక్టు కార్యాలయం పరిధిలో అంగన్వాడి సిబ్బందిపై క్షేత్రస్థాయిలో కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఐసిడిఎస్ పథకం కింద 1. అనుబంధ పోషకాహారం 2. ప్రీ స్కూల్ విద్య, 3. పోషకాహారం మరియు ఆరోగ్య విద్య, 4 రోగ నిరోధకత 5. ఆరోగ్య తనిఖీ 6.రెఫరాల్ సేవలు 0-6 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు గర్భిణీ స్త్రీలకు మరియు పాలిచ్చే తల్లులకు ఐసిడిఎస్ పథకం కింద సేవలందించాలని కోరారు.వెంకటాపురం, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వాడి కేంద్రాలలో,విధి విధానాలపై పర్యవేక్షణ, బిల్లులపై క్షేత్రస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, పూనెం అర్జున్, తాటి నాగరాజు, బొగ్గుల రాజ్ కుమార్, మడకం రమేష్, మడకం దేవి కుమారి, మడకం కృష్ణవేణి, దీపిక తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో గెలుపుతో బీజేపీ శ్రేణుల సంబరాలు




గణపురం ఫిబ్రవరి 08 మేజర్ న్యూస్ సూర్య: రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ గెలుపొందడంతో గణపురం మండలం కేంద్రంలో బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. గణపురం మండల కేంద్రంతో పాటు చెల్పూర్ గ్రామంలో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఊర నవీన్ రావ్ మాజీ అధ్యక్షులు జిట్టబోయిన సాంబయ్య సీనియర్ నాయకులు సోమ దామోదర్, గుండా సంపత్ బూత్ అధ్యక్షులు కూకట్ల నరేందర్, వడ్డెం రాజశేఖర్, వేముల రమేష్ భూక్య హరిలాల్ తుమ్మల్ల నరేష్ కంకణాల వంశీ మర్రి కుమార్ బిల్లా దేవేందర్ డాకూరి కృష్ణారెడ్డి తూముల శివ, కుక్కల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాడిచర్ల వసతి గృహం అధ్వానం..?

### చెత్త చెదారంతో వెదజల్లుతున్న దుర్గంధం

### దోమలకు ఆవాసాలుగా వసతి గృహం

### అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఈ దుస్థితి




మల్హార్, ఫిబ్రవరి 08 మేజర్ న్యూస్ సూర్య : ఆర్థికంగా వెనుకబడిన గిరిజన విద్యార్థుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన తాడిచెర్ల గిరిజన సంక్షేమ వసతి గృహం దుస్థితి అధ్వానంగా తయారయింది. వసతి గృహం చుట్టూ చెత్త చెదారం, మరుగుదొడ్ల నిర్వహణ లేక దుర్గంధం వెదజల్లుతోంది. ఇదే కాకుండా వసతి గృహంలో అనేక సమస్యలు తిష్ఠ వేశాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వ వసతి గృహం దుస్థితి అధ్వానంగా తయారైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలోని తాడిచెర్ల గిరిజన సంక్షేమ వసతి గృహంలో అడుగడుగునా అన్ని సమస్యలే నెలకొన్నాయి. ఇక్కడ ఒకటవ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉన్నట్లు హాస్టళ్లలో ఉన్న సిబ్బంది చెపుతున్న రిజిస్టర్ లో మెయింటేన్ చేస్తున్న రికార్డుకు వసతి గృహంలో ఉన్న విద్యార్థుల సంఖ్యకు బారీ తేడా ఉంది. ఈ వసతి గృహంలో సరైన సదుపాయాలు లేక విద్యార్థులు సతమతమవుతతున్నారు. వసతి గృహం చుట్టూ పిచ్చి మొక్కలు, చెత్త చెదారంతో దోమలకు ఆవాసాలుగా మారాయి. తాగునీటి శుద్ధి చేసే యంత్రం ఉన్న వాటి మరమ్మతులు మూలన పడి ఉంది. చేసేది లేక విద్యార్థులు బోరుబావి నీళ్లు తాగుతున్నారు. హాస్టళ్ కుళాయి సైతం శుద్ధి చేసిన దాఖలాలు



కనబడడం లేదు. ఇక మరుగుదొడ్ల పరిస్థితి అద్వానంగా తయారయింది. మరుగుదొడ్ల పక్కనే మురుగు నీరు నిల్వ, దుర్వాసన వస్తు కంపు కొడుతున్నాయి. పలు మరుగుదొడ్లకు తలుపులు సైతం లేకుండా శిథిలావస్థకు చేరి ఎక్కడికి అక్కడ పగిలిపోయి ఉన్న పరిస్థితి నెలకొంది. మంచినీటి వాటర్ ట్యాప్ లు ఎక్కడికి అక్కడ పగిలిపోయి ఉన్న పరిస్థితి దాపురించింది. ముఖ్యంగా వసతి గృహం చుట్టూ చెత్త అపరిశుభ్రత పేరుకుపోయి ఉండడంతో విద్యార్థులు ఉండలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వం ఇటీవల మిస్ చార్జీలు పెంచిన సరైన పౌష్టికాహారం అందడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మొత్తంగా ఈ హాస్టల్లో హెచ్ ఎం తో పాటు వార్డెన్ విధులకు గైర్హాజర్ అవుతూ మెస్ సిబ్బంది తో పాటు ఒకే ఒక్క టీచర్ తో కాలం వెళ్లదీస్తున్నారు. వార్డెన్, హెచ్ఎం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుం డడం మూలంగా నిర్వాహణ అధ్వానంగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వసతి గృహంలో విద్యుత్ సరఫరా వైర్లు సైతం ఊడి పోయి ఫ్యాన్లు లేక రాత్రి సమయాల్లో విద్యార్థులు బిక్కు బిక్కు మంటు కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా సంక్షేమ వసతి గృహాల ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేసి మౌలిక సదుపాయలకు చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు







# మంత్రి మెప్పు కోసమే బిఆర్ఎస్ నాయకులపై ఆరోపణలు

### మాజీ ఎంపీటీసీ సభ్యురాలు రావుల కల్పన మొగిలి



మల్హార్, ఫిబ్రవరి 08 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులపై చేసిన ఆరోపణలు మంత్రి మెప్పు కోసం చేశారే తప్ప మండల ప్రజలకు రోడ్డు నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేదని ఇలాంటి ఆరోపణలు అర్థం లేనివని మాజీ ఎంపీటీసీ సభ్యురాలు రావుల కల్పన మొగిలి, మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు జాగరి హరీష్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన తాడిచర్ల లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. తాడిచర్ల – భూపాలపల్లి రోడ్డు నిర్మాణం పై మీ నాయకుడైన దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు అవగాహనే లేదని ఐనా మేమే చేస్తామని అనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పెట్టిన పాత్రికేయుల సమావేశం మంత్రి శ్రీధర్బాబు మెప్పు కోసం తప్ప ప్రజలకు ఎలాంటి లాభం లేదని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రానికి రోడ్డు నిర్మాణం గురించి అడిగితే ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ మాట్లాడడం హాస్యాస్పదం అని అన్నారు. మీ నాయకుడు దుద్దిల శ్రీధర్ బాబు 20 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు కూడా మండల కార్యాలయాలను తాడిచర్లకు తీసుకురాలేకపోతే మా నాయకుడు పుట్టా మధు ఎమ్మెల్యేగా గెలిచిన నాలుగు సంవత్సరాల కాలంలోనే మంథని నుండి రెవెన్యూ కార్యాలయాలను తాడిచర్లకు తీసుకొచ్చారని తెలిపారు. పుట్ట మధుకర్ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ మండలంలో రోడ్లు వంతెనలు తీసుకొస్తే అభివృద్ధిని చూసి కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక ఏం మాట్లాడుతున్నారో వాళ్లకే అర్థం కావడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఇచ్చిన 420 హామీలను అమలు చేస్తామని చెప్పి మోసం చేసిన చరిత్ర మీది కాదా అని ప్రశ్నించారు. మీ ఉనికి కోసం ఎన్ని ఆరోపణలు చేసిన ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితుల్లో లేరని విమర్శించారు.

# మన ఊరు మన జిల్లా తో విద్యార్థులకు
# టై బ్యాడ్ బెల్ట్ షూ నోట్స్ అందించిన బేవార్స్ హీరో సంజోష్

ఏటూరునాగారం. ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ సూర్య : మన జిల్లా మన హీరో మన కోసం అనే నినాదం తో తన సొంత జిల్లా లో తన వంతు తన ఊరికి విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని తపన తో ముందుకొచ్చిన ఏటూరు నాగారం మండలం శంకరాజుపల్లి గ్రామానికి చెందిన యువ హీరో సంజోష్ తన సంజోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏటూరు నాగారం మండలం రామన్న గూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న 150 విద్యార్థులకు టై,బెల్ట్,షూస్, నోట్ బుక్స్, ప్యాడ్,పెన్సిల్స్ పంపిణీ చేశారు.అదేవిధంగా కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న .రామన్న గూడెం జిల్లా పరిషత్ స్కూల్ నేషనల్ సైన్స్ఫేర్ కు ఎంపికైన ఇద్దరు విద్యార్థులకు 10 వేల చొప్పున ఇద్దరికీ నగదు అందజేశారు.విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి వారితో కలసి హీరో సంజోష్ భోజనం చేశారు.సంజోష్ మాట్లాడుతూ..తను ఎంతో కష్టపడి సినీ రంగంలోకి వెళ్లి హీరో అయ్యాననని బేవర్స్ సినిమా ద్వారా అరంగ్రేటం చేశానని,ప్రస్తుతం సోదర సినిమా త్వరలో రిలీజ్ అవుతుందని తన సొంత జిల్లా ములుగు కు తన వంతు తన సంజోష్ ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందించాలనే సంకల్పంతో తన వంతు విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్,షూస్ , నోట్ బుక్స్, ప్యాడ్ పెన్సిల్స్ పంపిణీ చేసినట్లు యువ హీరో సంజోష్ తెలిపారు.బీద విద్యార్థులకు తన సంజోష్ ఫౌండేషన్ ద్వారా ఎప్పటికీ అండగా ఉంటానని ఆయన తెలిపారు. తన సొంత ఖర్చులతో నలుగురు విద్యార్థులను చదివిస్తున్నట్లు తెలిపారు. భవిత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కత్తి మొగిలి గౌడ్ విద్యార్థులకు 150 నోటుబుక్కులు పెన్నులు అందజేశారు.ఈ కార్యక్రమంలో విజన్ కంపెనీ కో ఫౌండర్ ఉపేంద్ర రాజ్ పల్లి,రామన్న గూడెం ప్రధాన ఉపాధ్యాయులు కొయ్యాడ మల్లయ్య,కోడి వెంకటేశ్వర్లు,సయ్యద్ సర్వర్,రాములు తదితరులు పాల్గొన్నారు.మనసున్న మహా రాజు హీరో సంజోష్ సాయిబాబా దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఏటూరునాగారం మండల కేంద్రంలోని కస్తూరుబా గాంధీ పాఠశాల జూనియర్ కళాశాలలో పదో తరగతి విద్యార్థులకు మరియు ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ విద్యార్థులకు మార్చిలో జరగబోతున్నటువంటి పరీక్షలకు



ఎగ్జామినేషన్ కిట్ ఇవ్వమని సాయిబాబా దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ సూచన మేరకు వెంటనే స్పందించి 92 మంది విద్యార్థులకు బేవర్స్ హీరో సంజోష్ సంజోస్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు అందజేశారు. హీరో సంజోష్, విజన్ ఉపేంద్ర ఎంఈఓ కొయ్యడ మల్లయ్య సాయిబాబా కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ని ఉపాధ్యాయులు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హీరో సంజోష్ మాట్లాడుతూ మన ఊరు మన జిల్లా పేరుమీద అమ్మలాంటి కస్తూర్బా స్కూల్ కి రావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని మిత్రుడి




సూచన మేరకు పరీక్షలకు సమయ కిట్టు నాచేత ఇప్పించడం పిల్లలతో కలవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని భవిష్యత్తులో కూడా అనేక సేవా కార్యక్రమాలు చేస్తానని జన్మనిచ్చిన ఈ ప్రాంతాన్ని మర్చిపోననిఅన్నారు . ఈ సందర్భంగా పెండాల ప్రభాకర్ మాట్లాడుతూ చరవాణి ద్వారా వెంటనే స్పందించిన హీరో సంజోస్ విద్యార్థులకు పరీక్షలకి ఇవ్వడం సంజూస్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడం మంచి మనసున్న మహారాజు అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఓ మడే అరుణ, ఎంఈఓ




కొయ్యడ మల్లయ్య, విజన్ ఉపేంద్ర, సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, ఎట్టి స్వరూప, విజయ, రమ్యకృష్ణ, రేఖా రాణి, నాగలక్ష్మి, శోభారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.






## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



రాయపర్తి, ఫిబ్రవరి 8(మేజర్ న్యూస్ సూర్య):తమతో పాటు విద్యాబుద్ధులు నేర్చుకొని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాలమిత్రునీ కుటుంబానికి శనివారం తన తోటి స్నేహితులు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు.మండలంలోని శివరామపురం గ్రామానికి చెందిన చెడుపాక దయాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా 2002 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన స్నేహితులు ఓరిగంటి నాగరాజు,బాధవత్ వీరు నాయక్,పెదగాని భరత్,కన్నెకంటి ప్రసాద్ లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 12000 రూపాయలు ఆర్థిక సహాయం, 50 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాగపురి సోమయ్య గౌడ్. తాళ్ల పెల్లి సంతోష్ గౌడ్. తాజా మాజీ సర్పంచ్ చెడుపాక కుమారస్వామి.భూక్య జగన్. పసునూరి యాకుబ్ రెడ్డి. చెడుపాక యాకయ్య,తాళ్లపల్లి మల్లేష్ గౌడ్,ఓరుగంటి చంద్రయ్య ,ప్రభాకర్,యాకయ్య,యాకోబు.భువన్ తదితరులు పాల్గొన్నారు.

## చార్టెడ్ అకౌంటెంట్ పట్టా అందుకున్న మర్రి శ్రీనివాస్



రాయపర్తి, ఫిబ్రవరి 8(మేజర్ న్యూస్ సూర్య): వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన ఓ నిరుపేద రైతు కుటుంబయు వకుడు చార్టెడ్ అకౌంటెంట్ విద్యా భ్యాసం పూర్తి చేసుకొని శనివారం హైదరాబాదులో చార్టెడ్ అకౌంటెంట్ కాన్విగేషన్ పట్టాను అందుకున్నారు.మర్రి లక్ష్మి – వెంకటేశం ల కుమారుడైన శ్రీనివాస్ గ్రామీణ ప్రాంతంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకుని హైదరాబాద్ లోని ద ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్ లో నాలుగేళ్ల సిఏ కోర్సును పూర్తి చేసుకుని ఇన్స్టిట్యూట్ సారథ్యంలో జరిగిన గచ్చిబౌలి స్టేడియం లో జరిగిన వేడుకల్లో కాన్విగేషన్ పట్టాను అందుకున్నారు. సందర్భంగా రాయపర్తి లో శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు సంబరాలు జరుపుకున్నారు.

## నూతన వధూవరులను దయాకర్ రావు ఆశీర్వాదం



రాయపర్తి,ఫిబ్రవరి 8(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కాట్రపల్లి ఊకల్ గ్రామం బాలాజీ తండా కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడి రాజు శ్రీను సమీప బంధువులు గుమ్మడి రాజు వెంకన్న కుమారుడు సందీప్ అక్షిత బానోత్ వెంకన్న కూతురు వెన్నెల – తరుణ్ వివాహ వేడుకలో శనివారం రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు,మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మణ్ నాయక్,కర్ధూరి రత్నాకర్ రెడ్డి, ఎండి అన్వర్ పాషా చందు రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రాజకీయాన్ని అడ్డుకునేదిబిజెపి పార్టీ మాత్రమే

### బిజెపిమండలనాయకులు తోటరమేష్

### 26 సంవత్సరాల తర్వాత ఢిల్లీకోట పై

### ఎగిరిన బిజెపిజెండా



నెల్లికుదురు ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్(సూర్య) అవినీతి రాజకీయాలకు గుణపాఠం చెప్పే విధంగా అత్యధిక మెజారిటీతో26 సంవత్సరాలు తర్వాత ఢిల్లీ కోటపై భారతీయ జనతా పార్టీ అత్యధిక మెజారిటీతోగెలిచి కమలం జెండాను ఎగరవేసిందనిభారతీయ జనతా పార్టీ మండల నాయకులు తోట రమేష్ అన్నారు.శనివారం ఢిల్లీ కోటపైబిజెపి గెలుపును స్వాగతిస్తూమండల కేంద్రంలో ఏర్పాటు చేసినవిలేకరుల సమావేశంలో మండల నాయకులు రమేష్ మాట్లాడుతూ మోసపూరిత హామీలు చేస్తూ ప్రజలను ఎన్ని రోజులు మభ్యపెట్టినప్పటికీప్రజలకు అర్థమైన రోజు గెలుపుని నిజానికి నిజాయితీకి కట్టబెడతారని ఢిల్లీ ప్రజలు నిరూపించారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,రేషన్ కార్డుల పేరుతోఇప్పటికే మూడుసార్లు గ్రామ సభలు ఏర్పాటు చేసికొత్తగా ఆన్లైన్ లో అప్లై చేసుకోవాలనిప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వంవెంటనే అర్హులైన అందరికీ అమలు చేయాలని అన్నారు.హామీలు అమలు చేస్తూ కాంగ్రెస్ తీరును మార్చుకోకపోతేఢిల్లీ నుంచి కొడితే గల్లీలోని కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అవుతుందని హెచ్చరించారు.ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ప్రజలకు న్యాయం చేయడంమరువకూడదని, లేనట్లయితే అధికారంలోకి తెచ్చిన ప్రజలేతిరిగి కనుమరుగయ్యేలా చేయగలరనిఅన్నారు.

### ఎంసీపీఐ యు- ఏఐసీటియు ఆధ్వర్యంలో నిరసన



కేసముద్రం,ఫిబ్రవరి 8: ఎంసిపిఐ యు-ఆర్ఎంపిఐ కమ్యూనిస్టు కోఆర్డినేషన్ జాతీయ కమిటీల పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 50 లక్షల 65 వేల కోట్ల రూపాయల కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కనీస కేటాయింపులు లేకపోవడం అన్యాయం అంటు ఎం సిపిఐ యు- ఏఐసిటియు ఆధ్వర్యంలో శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్షపూరిత ప్రజావ్యతిరేక కేంద్ర బడ్జెట్ అన్నారు.రాష్ట్ర విభజన హామీల ప్రకారం బయ్యా రంలోని ఉక్కు కర్మాగారం ఏర్పాటు కొరకు నిధులు కేటాయించకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.సంపన్నులకు పన్ను రాయితీలు ఇచ్చి పేద, మధ్యతరగతి సామాజిక వర్గాలపై పరోక్ష పన్నుల భారం పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకానికి అదనంగా నిధులు కేటాయించలేదని,ధరల పెరుగుదల జీఎస్టి పెంపుదలతో అనేక ఇబ్బందులు పడుతున్న కార్మిక వర్గాన్ని ఈ బడ్జెట్ విస్మరించిందని ఆయన అన్నారు.మొత్తం తెలంగాణ సమాజం కు వ్యతిరేకంగా ఉండబడిన ఈ బడ్జెట్ ను సవరించా లని తెలంగాణ జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు వచ్చే విధంగా తెలంగాణ రాష్ట్రం నుండి ఉండబడిన 8 మంది బీజేపీ ఎంపీలలో కిషన్ రెడ్డి,బండి సంజయ్ ఇద్దరు కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్ర అభివృద్ధికి అధిక నిధులు తెచ్చే విధంగా కొట్లాడాలని, లేనియెడల కేంద్ర ప్రభుత్వంపై ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తా మని కంచ వెంకన్న తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వారిలో బొల్లోజు రామ్మోహన చారి, ధారావతు రమేష్,నేరడ వీరస్వామి,గుగులోతు రాజు,వేల్పుల వెంకన్న, గుగులోతు లక్ష్మణ్, గంద్రకోటి యాకయ్య,బోడ వీరన్న,సాంబ తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి కోసం విరాళాల సేకరణ



### కల్వలకు చెందిన రాజేష్, హేమలత దంపతుల కృషితో

### రూ.3.2 లక్షలు అందజేత

### దాతల సహకారాన్ని అభినందించిన మార్కెట్ చైర్మన్

### గంట సంజీవరెడ్డి

కేసముద్రం,ఫిబ్రవరి 8 :రక్తానికి సంబంధించిన అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారి వైద్యం కోసం కల్వలకు చెందిన దంపతులు భారీ మొత్తంలో విరాళాలు సేకరించి తమ దయార్థ హృదయాన్ని చాటు కున్నారు. మహబూ బాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన గార వినోద్ కుమార్, విజయ దంపతుల కుమార్తె విశృత ప్రియాన్షి రక్తానికి సంబంధించిన అరుదైన వ్యాధితో బాధపడుతోంది. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న కేసముద్రం మండలం కల్వల గ్రామాని కి చెందిన బొగ్గుల రాజేష్, హేమలత దంపతులు విరాళాలను సేకరించారు. వీరు హైదరాబాద్ లో ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ లో పనిచేస్తున్నారు. తాము పని చేసే పాఠశాల సిబ్బంది,మిత్రులు, బంధువులు ఇలా తెలిసిన వారు 290 మంది నుండి రూ.12వేల నుంచి రూ.50ల వరకు స్వీకరించి రూ.3.13లక్షలను చిన్నారి పాప కోసం విరాళాలను సేకరించారు. ఈ విరాళా లను శనివారం కల్వలలో నిర్వహించిన కార్యక్రమం లో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా చిన్నారి కుటుం బానికి అందజేశారు.పాప ఆ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న గంట సంజీవరెడ్డి అప్పటిక ప్పుడు స్పందించి తన వంతు సహాయంగా రూ.5వేలు,గ్రామస్తుడు పొడేటి దినేష్ రూ.2వేలను అందజేశారు. మొత్తంగా బాధిత కుటుంబానికి రూ.3.2లక్షలను అందజేశారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ... సామాజిక మాధ్యమంలో చూసి చిన్నారి వైద్య సహాయం కోసం బొగ్గుల రాజేష్, హేమలత దంపతులు చేస్తున్న కృషిని అభినందిం చారు. ఈ దంపతులు గతంలోనూ గ్రామంలో రెండు కుటుంబాలకు ఇలాగే సహాయాన్ని అందించారని గుర్తు చేశారు. మానవసేవ మాధవసేవ అని, ఈ రోజుల్లో సమాజంలో పరోపకారం చేసేందుకు కొద్దిమందే ఉన్నారని, అలాంటి వారిని ప్రోత్స హిస్తే బాధితులకు మరిన్ని సహాయ సహకారాలు అందుతాయని అన్నారు. ప్రభుత్వం తరఫున చిన్నారికి వైద్య సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటా నని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతనూరి వెంకన్న, బొగ్గుల నాగయ్య, కాంగ్రెస్ పార్టీ కేసముద్రం, ఇనుగుర్తి మండలాల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, కూరెళ్ళి సతీష్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మోడెం రవీందర్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గండి శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య, గంట బాల కృష్ణారెడ్డి, చింతనూరి రాజయ్య, చీకటి ఏలాద్రి, ఏదునూరి మహేందర్, పొడెటి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పీఠం కైవసం చేసుకున్న భారతీయ జనతా పార్టీ

## హసన్ పర్తి లో పార్టీ నేతలతో బిజెపి సంబరాలు



హసన్పర్తి, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ (సూర్య).ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో ఢిల్లీ పీఠాన్ని బిజెపి కైవసం చేసుకున్న సందర్భంగా శనివారం హసన్పర్తి మండల కేంద్రంలో బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. హసన్పర్తి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ఆధ్వర్యంలో పార్టీ నేతలతో సంబరాలు చేసుకోని, స్వీట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు.వీరితోపాటు వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పెద్ది మహేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుజ్జుల సుదర్శన్ రెడ్డి, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, రైల్వే బోర్డు మెంబెర్స్ మేకల హరి శంకర్, దాసరి రాజు, జిల్లా ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి పెద్ది కిషన్ రెడ్డి, సముద్రాల అశోక్, మాజీ మండల అధ్యక్షులు గుర్రాల చంద్రమౌళి, మాజీ మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వరరావు, దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, పెద్దమ్మ నరేష్, పింగిలి ఉమారెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, శీలం బిక్షపతి, జ్ఞానేశ్వర్, ఇమ్మడి కరుణాకర్, అమీర్, హసన్పర్తి మండల్, రూరల్, 66 డివిజన్,1వ డివిజన్ బూత్ అధ్యక్షులు రమిషెట్టి అశోక్, శివ కృష్ణ, రాజేందర్, రాజు,ప్రమోద్ రెడ్డి, రమేష్, యటకాయల రమేష్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, రవితేజ పాల్గొన్నారు.

### ఉచిత మెగా వైద్య శిబిరం. సద్వినియోగం చేసుకోవాలి

### డాక్టర్ మౌనిక. చంద్రమోహన్.



నడి కూడ ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్:నడికూడ మండలం కౌకొండ గ్రామ వాస్తవ్యులు ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ చంద్రమోహన్ కార్డియాలజిస్ట్, డాక్టర్ మౌనిక ఫిజియాలజీ దంపతుల ఆధ్వర్యంలో కౌకొండ గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు మల్లారెడ్డి నారాయణ మల్టీస్పెషల్టి హాస్పిటల్ వివిధ విభాగాల వైద్య బృందం హైదరాబాద్, చే జిల్లా డిఎంహెచ్ ఓ -, పిహెచ్సి రాయపర్తి వారి సహకారంతో కౌకొండ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఆదివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత మెగావైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుచున్నది కావున కౌకొండ గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ శిబిరంకు హైదరాబాదు నుండి 1.గుండె వైద్య నిపుణులు 2.క్యాన్సర్ వైద్య నిపుణులు 3.స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు 4.కీళ్లు మరియు ఎముకల సంబంధిత వైద్య నిపుణులు5. కంటి మరియు పళ్ళ సంబంధిత వైద్య నిపుణులు 6. జనరల్ ఫిజీషియన్ మరియు మొదలగు సుదీర్ఘ అనుభవం ఉన్న హైదరాబాద్ డాక్టర్స్ తో వైద్య పరీక్షలు నిర్వహించబడును. కావున ఈ సువర్ణ అవకాశం మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్లా దంపతులు..



పరకాల రూరల్ ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్: పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామ శివారులోని లలిత కన్వెన్షన్ హాల్ లో నడికుడ మండల మాజీ సర్పంచ్ .ఊర నిర్మల.రవీందర్ రావు దంపతుల కుమార్తె అంజలి. కార్తీక్. వివాహ మహోత్సవ వేడుకల కు పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి చల్లా చిరుకానుక అందజేయడం జరిగింది. ఈ వివాహ మహోత్సవంలో పరకాల మరియు నడికుడ మండలాల ముఖ్య నాయకులు మాజీ సర్పంచులు మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# అప్ పార్టీకి స్వస్తి పలికిన డిల్లీ ప్రజలు





### కాషాయం వైపు మొగ్గు చూపిన ఢిల్లీ ఓటర్లు

### అప్ పార్టీని చీపురుతో సహా ఉడ్చేసిన ఓటర్

### బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి8 మేజర్ న్యూస్(సూర్య)ఆప్ పార్టీ కి డిల్లీ ప్రజలు స్వస్తి పలికి కాషాయం వైపు మొగ్గు చూపారని,ఢిల్లీ అయినా గల్లీ అయినా నరేంద్ర మోడీ తోనే దేశ అభివృద్ధి సాధ్యం అని డిల్లీ ప్రజలు కోరుకున్నారని వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు.శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లో డిల్లీ ఫలితాల్లో బీజేపీ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుపొంది డిల్లీ పీఠం కైవసం చేసుకొన్న సందర్బంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు గంట రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు సమక్షంలో మిఠాయిలు పంచి, బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దాదాపు 27ఏళ్ళ తర్వాత ప్రజలు ఢిల్లీ పీఠానికి పట్టం కట్టారని,డిల్లీ ప్రజలు చీపురితో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని అన్నారు. ప్రజాస్వామ్య బద్దమైన మోడీ పాలన ను డిల్లీ ప్రజలు కోరుకున్నారని, అవినీతి,కుంభకోణాలు, జైలు పార్టీలు మాకు వద్దని ఢిల్లీ ఓటర్లు తేల్చేశారు అన్నారు.డిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందేనని, మేధావి వర్గం అంతా బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలోని మేధావి వర్గం, ఉద్యోగ ఉపాద్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. శాసనసభలో మీ సమస్యల గురించి ప్రశ్నించేది బీజేపీ ఒక్కటే అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు,మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# బీజేపీ కి జై కొట్టిన ఢిల్లీ ప్రజలు



### అప్ పార్టీని చీపురుతో సహా ఉడ్చేసిన ఢిల్లీ ఓటర్లు

### బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్

నర్సంపేట, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ (సూర్య): ఇది ప్రజాస్వామ్య విజయం, ఢిల్లీ భవిష్యత్తు మరింత అభివృద్ధి భారత ప్రధాని నరేంద్ర మోడీ తోనే అని నమ్మి ఓట్లు వేసిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ . ఈ సందర్భం గా మాట్లాడుతు డిల్లీ ప్రజలు చీపిరితో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని అన్నారు.అనంతరం నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్ చౌరస్తాలో ఢిల్లీ పీఠం బి జె పి పార్టీ కైవసం చేసుకొన్న సందర్భంగా బిజెపి శ్రేణులు స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచుతూ, బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు.ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి నరసింహా రాములు, రూరల్ మండలం అధ్యక్షులు తనుగులు అంబేద్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రామచందర్ సీనియర్ నాయకులు రవీందర్ సింగ్ (చిన్న ), కోమల్ రెడ్డి, లక్ష్మీనారాయణ, బీజేవైఎం నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్ బిజెపి పట్టణ నాయకులు ఠాకూర్ శివంజన్ సింగ్, ఠాకూర్ విజయ్ సింగ్, పొనుగోటి రవీంద్ర చారి, ముత్యం శ్రీనివాస్, మల్లాజీ నరేందర్, మల్యాల సాంబమూర్తి, కందగట్ల నాగరాజు, మురహరి విజయ్, బీజేవైఎం జిల్లా నాయకులు అచ్చ దయాకర్,శ్రీనివాస్, తప్పెట్ల సతీష్, చిలువేరు అన్వేష్ , బానోతు రాజేందర్, గట్ల సాయి, తొటం నిశాంత్, రాకేష్, అశోక్ సామల ప్రవీణ్ కుమార్,పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### బడి బయట పిల్లలను బడిలో చేర్పించేందుకు కృషి

### సమ్మతించిన పిల్లల తల్లిదండ్రులు



కేసముద్రం, ఫిబ్రవరి 8: కేసముద్రం మండలం,తిమ్మంపేట ఇటుక బట్టీల వద్ద బడి బయట తిరుగుతున్న ఒరిస్సాకు చెందిన ఇటుక బట్టి కార్మికుల పిల్లలను 12 మందిని ఎంపి యుపిఎస్ మహమూద్ పట్నం ప్రధానోపాధ్యాయులు ఎం. సురేష్ నాయుడు గుర్తించి వారిని బడిలో చేర్పించు టకు శనివారం ఇటుక బట్టి కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ యుపిఎస్ మహమూద్ పట్నం ప్రధానోపాధ్యా యులు మేకల సురేష్ నాయుడు,సీఆర్పీ మహమ్మద్ సుల్తానా తో కలిసి బడి బయట పిల్లల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను సోమవారం నుండి మహమూద్ పట్నం పాఠశాలకు పంపిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

### స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



చెన్నారావుపేట, ఫిబ్రవరి 8,మేజర్ న్యూస్ (సూర్య ):లింగపురం గ్రామానికి చెందిన ఏం.డి అంకుష్ కొన్ని రోజుల క్రితం మృతి చెందాడు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న అంకూస్ కుటుంబ సభ్యులకు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు చిన్ననాటి స్నేహితులు.25 వేల రూపాయలను ఆర్థిక సాయం భార్య ముంతాజ్, కొడుకు పిరోజ్ కు అందజేసి స్నేహితుడు లేకున్నా ఆ కుటుంబానికి ఎల్లవేళలా సాయ సహకారాలు అందిస్తామని, స్నేహితుడి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్నేహితుడు లేకున్నా స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఆ చిన్ననాటి స్నేహితులను ఇది స్నేహమంటే అని గ్రామ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో గడ్డం వీరేందర్,కొక్కు నరసింహస్వామి,అల్లి రవి,జూలూరి సతీష్,గుర్రం రాజనర్సయ్య, గోడిశాల వెంకటగిరి,గోలి రవీందర్,శెట్టి సదయ్య,డ్యాగల వెంకట్రామ్ నర్సయ్య,కోక్కు జంపయ్య, ఆకుల అశోక్,నావిండ్ల సుమన్,బొడ్డుపల్లి దుర్గయ్య,పండుగ నరేందర్,పోతూ రాజు,పోతు మహేందర్,పుట్ట మధు,కరిజల నరసయ్య,రాయరాకుల సుధారాణి,వెంగల్ దాసు బిక్షపతి,అలువాల శ్రీలత,తుత్తూరు నరసయ్య,సిద్ధ శ్రీధర్,పిల్లల మరి కవిత,పసునూటి రవీందర్,గజ్జి కవిత,యాదనాల కట్టయ్య, మంచిక యాదగిరి తదితులున్నారు.

### పులిగిల్ల పాఠశాలలో బేటి పడావో బేటి బచావో పై అవగాహన



నడి కూడ ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ నడి కూడ మండలం పులిగిల్ల గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల లో బేటి బచావో బేటి పడావో పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పాఠశాలలోని చదివే చిన్నారులతో కార్యక్రమం నిర్వహించారు. ఆడపిల్లల చదువు అవనికి వెలుగు అని ఆడపిల్లలను రక్షించాలని లింగ నిర్ధారణ పరీక్షలను చేయకూడదని ప్రతి ఆడపిల్లను చదివించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ రెడ్డి సూచించడం జరిగింది. లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట విరుద్ధంగా అబార్షన్లు చేసినవారి గురించి టోల్ ఫ్రీ నెంబర్ 104 1098 100 మరియు 181 కు ఫిర్యాదు చేయాలని ఫిర్యాదు చేసిన వారి పేర్లు రహస్యంగా ఉంచడం జరుగుతుందని ఆశ వర్కర్లు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ ఉపాధ్యాయునిలు ఉమ పద్మ కవిత ప్రదీప్ రాజేష్ నిరోషా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ పబ్బాసరిత ఆశ హెల్త్ వర్కర్లు మరియు అంగన్వాడి టీచర్లు మరియు పాల్గొనడం జరిగింది

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



చెన్నారావుపేట, ఫిబ్రవరి 8,మేజర్ న్యూస్ (సూర్య ):లింగపురం గ్రామానికి చెందిన ఏం.డి అంకుష్ కొన్ని రోజుల క్రితం మృతి చెందాడు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న అంకూస్ కుటుంబ సభ్యులకు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు చిన్ననాటి స్నేహితులు.25 వేల రూపాయలను ఆర్థిక సాయం భార్య ముంతాజ్, కొడుకు పిరోజ్ కు అందజేసి స్నేహితుడు లేకున్నా ఆ కుటుంబానికి ఎల్లవేళలా సాయ సహకారాలు అందిస్తామని, స్నేహితుడి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్నేహితుడు లేకున్నా స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఆ చిన్ననాటి స్నేహితులను ఇది స్నేహమంటే అని గ్రామ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో గడ్డం వీరేందర్,కొక్కు నరసింహస్వామి,అల్లి రవి,జూలూరి సతీష్,గుర్రం రాజనర్సయ్య, గోడిశాల వెంకటగిరి,గోలి రవీందర్,శెట్టి సదయ్య,డ్యాగల వెంకట్రామ్ నర్సయ్య,కోక్కు జంపయ్య, ఆకుల అశోక్,నావిండ్ల సుమన్,బొడ్డుపల్లి దుర్గయ్య,పండుగ నరేందర్,పోతూ రాజు,పోతు మహేందర్,పుట్ట మధు,కరిజల నరసయ్య,రాయరాకుల సుధారాణి,వెంగల్ దాసు బిక్షపతి,అలువాల శ్రీలత,తుత్తూరు నరసయ్య,సిద్ధ శ్రీధర్,పిల్లల మరి కవిత,పసునూటి రవీందర్,గజ్జి కవిత,యాదనాల కట్టయ్య, మంచిక యాదగిరి తదితులున్నారు.

## వెంకటాపూర్ ఎమ్మార్పీఎస్

## నూతన గ్రామ కమిటీ ఎన్నిక

### గ్రామ కమిటీ అధ్యక్షులుగా మంగళపల్లి రాజు మాదిగ

పరకాల రూరల్ ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులుపద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నిర్మాణంలో భాగంగా పరకాల మండలం వెంకటాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొయ్యడ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ హాజరయ్యారు. గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకుల సమక్షంలో వెంకటాపురం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగామంగళపల్లి రాజు మాదిగ . ఉపాధ్యక్షులుగా సిలివేరు రాకేష్. సిలువేరు అరవింద్ మాదిగ.లు ప్రధాన కార్యదర్శిగా సిలువేరు హరీష్ మాదిగ . కార్యదర్శులుగా కొత్తూరు శ్రీకాంత్. సిలివేరు బిక్షపతి మాదిగ.లు ప్రచార కార్యదర్శిగా కొత్తూరు రమాకాంత్ మాదిగ . కోశాధికారిగా దొగ్గల రాజకుమార్ మాదిగ. గౌరవ సలహాదారులుగా సిలువేరు జగ్జీవన్ మాదిగ . సిలువేరు జితేందర్ మాదిగ. సిలివేరు ప్రవీణ్ మాదిగ. సిలువేరు రాకేష్ మాదిగ.లు కార్యవర్గ సభ్యులుగా సిలువేరు సుమన్. దొగ్గల రాజకుమార్ . సిలివేరు సంపత్. అంతడుపుల శ్రీరామ్. సిలివేరు జోహార్ .మంగళపల్లి కుమారస్వామి .మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ కమిటీకి నియామక పత్రాన్ని ఏక్ శంకర్ మాదిగ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యమ సాధనలో భాగంగా జాతీయ రాష్ట్ర కమిటీలు నిర్ణయాలు తీసుకొని ఉద్యమ కార్యచరణకు ఏ పిలుపు ఇచ్చిన అమలు చేయడంలో గ్రామ కమిటీలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు సిలువేరు బాబు మాదిగ. సిలువేరు భాను మాదిగ. రాజయ్య. సదన్న. లింగన్న. బాబు మాదిగ. మరియు వెంకటాపూర్ మాదిగ కుల పెద్దలు పాల్గొన్నారు.

# మిర్చి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి





## ప్రభుత్వం మార్క్ ఫెడ్ ను రంగంలోకి దించి మిర్చి పంటను కొనుగోలు చేయాలి

## గ్రామాలలో మిర్చి పంటలను పరిశీలించిన తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కిషన్ రావు

నడి కూడ ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్: అన్నదాతలు ఆరు కాలం కష్టపడి శ్రమించి లక్షల్లో పెట్టుబడి పెట్టి మిర్చి పంటను పండిస్తున్న అన్నదాతల పరిస్థితి రోజురోజుకు దయనీయంగా మారుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతల పై సవతి ప్రేమ చూపిస్తున్నదని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కిషన్ రావు అన్నారు. శనివారం టీ ఆర్ ఆర్ ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ తో అన్నదాతలతో కలిసి కిషన్ రావు నడికూడ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మిర్చి పంటను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం కిషన్ రావు మాట్లాడుతూ.. రాష్ట్ర సర్కారు మార్క్ ఫెడ్ ను వెంటనే రంగంలోకి దించి మిర్చి కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మిర్చి ధర దయనీయ స్థితికి పడిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని పేర్కొన్నారు. మిర్చి ధరలు తగ్గడానికి అంతర్జాతీయ మార్కెట్లో ధర తగ్గడం కారణం కానే కాదని స్పష్టం చేశారు. ఒక ఎకరానికి 35 నుండి 40 క్వింటాళ్లు సాధారణ దిగుబడి వచ్చేదని, ఇప్పుడు 15 నుంచి 25 క్వింటాళ్లు మాత్రమే వస్తుందని చెప్పారు. ఒక ఎకరానికి సుమారు రూ.2 లక్షల పెట్టుబడినీ రైతులు మిరప పంటపై దార పోశారని, ప్రస్తుతం మార్కెట్లో ధర చూస్తే కంటిమీద కునుకు రావడం లేదని తెలిపారు. గత సంవత్సరం మిరప ధర రూ.23 వేలు పలికిందని, ప్రస్తుతం రూ.12 వేలకు కూడా కొనుగోలు చేసే దిక్కు కూడా లేకపోవడం బాధాకరమన్నారు.వ్యాపారులు, దళారులు, అధికారులు కుమ్మక్కై.. సిండికేట్ గా మారి మిర్చి రైతులకు నష్టం చేకూరుస్తున్నారని ఆరోపించారు. కోల్డ్ స్టోరేజీల్లో సైతం రైతులకు అవకాశం ఇవ్వడం లేదని, అక్కడ కమీషన్ ఏజెంట్లతో కుమ్మక్కై రైతులకు స్టోరేజ్ చేసుకునేందుకు అవకాశం ఇవ్వడం లేదని తెలిపారు. ప్రస్తుత మార్కెట్లో ఉన్న ధరను చూసి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు. తమకు ఆత్మహత్య శరణ్యం అనే రీతిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమది రైతు సర్కార్ అని పేర్కొనే ప్రభుత్వం మిర్చి రైతుల విషయమై ప్రత్యేక దృష్టి సారించాలని అభ్యర్థించారు. సిండికేట్ వ్యవస్థకు అడ్డుకట్ట వేసి మిర్చి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు. హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్. మండల ప్రధాన కార్యదర్శి టింకురాల రాజు . మొకిడి రాజయ్య. సురావు శంకర్రావు. మోకిడి రాజకుమార్. టేకురాల దేవా రావు .నాగూర్ల రాజీవ్. కర్ణాకర్ .బొంపెల్లి శంకర్రావు. పలువురు రైతులు పాల్గొన్నారు.

# నాటు సారాయి కేంద్రాలపై పోలీస్ ఎక్సైజ్ ఉమ్మడి దాడులు





## 400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

## 10 లీటర్ల నాటుసారా స్వాదీనం ఇద్దరిపై కేసు నమోదు

## ఎక్సైజ్ ఎన్ బిక్షపతి

గూడూరు ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ (సూర్య): నాటు సారాయి కేంద్రాలపై పోలీసులు ఎక్సైజ్ ఉమ్మడి దాడులు చేసి 400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం పది లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొని ఇద్దరు పై కేసు నమోదు చేశామని ఎక్సైజ్ ఎన్ బిక్షపతి అన్నారు, శనివారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎక్సైజ్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంటు వి బి కమలహాసన్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ఆదేశాల మేరకు గూడూరు సీఐ %+%.సూర్య ప్రకాష్ ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి, గూడూరు ఎస్సై %దీ%.గిరిధర్ రెడ్డి ఎక్సైజ్ ఎస్ఐ శ్రీమతి ఎస్ రాజేశ్వరి ల ఆధ్వర్యంలో గూడూరు మండలంలోని ఎర్రకుంట తండా సురేష్ నగర్ తండాలో నాటు సారాయి తయారీ కేంద్రాలపై ఉమ్మడిగా దాడులు చేసి 400 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 10 లీటర్ల నాటు సారాయిని, 30 కిలోల బెల్లం, 2 కిలోల పటిక స్వాధీనం చేసుకుని ఎర్రకుంట తండా కు చెందిన ఇద్దరిపై కేసు నమోదు చేసిసీఐ గారులు ఎస్సై గార్లు ఎర్రకుంట తండా సురేష్ నగర్ తండా వాసులకు నాటు సారాయి దుష్ఫలితాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ %+%. సూర్య ప్రకాష్ మాట్లాడుతూ నాటు సారాయి తయారుచేసిన, రవాణా చేసిన, అమ్మిన నాటు సారాయికి నల్ల బెల్లం అమ్మిన, రవాణా చేసిన మారిన చట్టాల ప్రకారం కఠినంగా శిక్షించబడతారని అలాగే గంజాయి, డ్రగ్స్ లాంటి వాటి వలన యువత చెడిపోవద్దని మంచిగా చదువుకొని సన్మార్గంలో నడవాలని ఆయన అన్నారు ఈ దాడులలో పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మైదం బాబు కుమార్తె వివాహానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు

గూడూరు ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్( సూర్య) మండలంలోని ప్రముఖ చికెన్ షాప్ వ్యాపారి మైదం బాబు కుమార్తె వివాహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు షాజహాన్ బెజ్జం మధుకర్ అరకాల కళ్యాణ్ పంజరబోయిన శ్రీను లు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



## సాంస్కృతిక సేన ప్రధాన కార్యదర్శిగా ఎల్తూరి రామచందర్ నియామకం

### నియామక పత్రాన్ని అందజేసిన మాజీ జెడ్పిటిసి,మండల పార్టీ అధ్యక్షులు



నెల్లికుదురుఫిబ్రవరి 8మేజర్ న్యూస్(సూర్య) కాంగ్రెస్ పార్టీసాంస్కృతిక సేనప్రధాన కార్యదర్శిగా తనను నియమించారని ఎల్తూరిరామచందర్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ లో మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులుగొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ చేతుల మీదుగా జిల్లాసాంస్కృతిక సేనప్రచార కార్యదర్శిగా నియామక పత్రాన్నిఎల్తూరి రామచందర్ అందుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాననిఅన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికిసాంస్కృతిక సేన తరపున తనను నియమించినందుకుకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు,సాంస్కృతిక సేన పంచాయతీరాజ్ శిశుసంక్షేమ శాఖదనసరి సీతక్క,ఎంపీ బలరాం నాయక్,జిల్లా అధ్యక్షులు భరత్ చంద్రారెడ్డి,మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్ లకు జిల్లా మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోటౌన్ అధ్యక్షులు రత్నపురపుయాకయ్య,అంజి ఎంపిటిసి గుగులోతు నరేష్,మండల ఓబిసిఅధ్యక్షులు ఆకులనరసయ్య,మాజీ వార్డు సభ్యులు హెచ్ రవి,టౌన్ ఉపాధ్యక్షులుఆకుల కొమురెల్లి,నిదానపెల్లి ప్రవీణ్,పిట్టల మురళి,అర్జున్ రెడ్డి,దర్శనం ప్రశాంత్ పాల్గొన్నారు.

## కురవి ఆలయంలో ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ ప్రత్యేక పూజలు.



కురవి పిబ్రవరి8,మేజర్ న్యూస్ (సూర్య ):మాజీముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆశీస్సులతో శాసనమండలిలో బిఆర్ఎస్ పార్టీ విప్ గా బాధ్యతలు స్వీకరించినందున మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ శనివారం రోజు కురవి మండలకేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేకపూజలు నిర్వహించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, బండ బిక్షం రెడ్డి, నరహరి గౌడ్, బోడ శ్రీను, నెహ్రు నాయక్, బాదే నాగన్న, అల్లూరి కిషోర్ వర్మ, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, జీవన్, బొజ్యా నాయక్, గంగాధర్ రెడ్డి,వినోద్, భద్రు,పెద్ది వెంకన్న,బంటు వెంకన్న, సంకపెల్లి నరసింహారెడ్డి, పలువాల నవీన్,రాము గౌడ్, సొడం చింటూ,బత్తిని వెంకన్న,బొమ్మకంటి వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ఆమ్ ఆద్మీ పార్టీని వారి చీపురుతోనే ఊడ్చేసిన ఢిల్లీ ఓటర్లు

### భూపాలపల్లి బిజెపి జిల్లా కన్వీనర్ రవీందర్ రెడ్డి



మొగుళ్ల పల్లి ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ (సూర్య ఢిల్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ విజయ దుందుభి మోగించిందని, అవినీతిమయమైన ఆమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీ ఓటర్లు వారి చీపురుతోనే ఉడ్చేశారని భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ ఢిల్లీలో ఘనవిజయం సాధించిన సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బిజెపి మొగులపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మోరే వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భాజపా శ్రేణులు బాణసంచా పేల్చి, స్వీట్లను పంపిణీ చేసి సంబరాలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ రవీందర్ రెడ్డి మాజీ మండలాధ్యక్షుడు చెవ్వ శేషగిరి కార్యకర్తలను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.కేజ్రీవాల్ అవినీతిపరుడు అని వారి ప్రభుత్వం అవినీతిమయమైందని గుర్తించి ఢిల్లీ ఓటర్లు వారిని ఢిల్లీ పీఠం నుంచి దించేసి, బిజెపి నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి విధానాలను పీఠం ఎక్కించారన్నారు. ఇక కాంగ్రెస్ దేశంలో ప్రజల వ్యతిరేక పోరాటాలు, ప్రజలకు అవసరం లేని మాటలను ప్రజలు ఇక నమ్మరు అనే విషయం తేటతెల్లమైందన్నారు. ఖర్గే వ్యాఖ్యలకు దేశ ప్రజలు ఖర్గేను బస్మాసుర హస్తంగా చూశారన్నారు. ఇకముందు దేశంలో ఎక్కడ కూడా కాంగ్రెస్ ముందుకు రాదని..ఎవరి దేశం వాళ్లు చూసుకోవాల్సిందేనని తేల్చి చెప్పారు. దేశ ప్రజలు, మన తెలంగాణ ప్రజలు కూడా అవినీతి ప్రభుత్వాలకు ఇక ముందు ఎట్టి పరిస్థితుల్లో అవినీతికి వ్యతిరేకంగా ఓటు వేయాలని ఒక నిర్ణయానికి వచ్చినట్టు ఢిల్లీ ఎన్నికలు సూచిస్తున్నాయని. ఇక మన రాష్ట్రంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా బిజెపి విజయ దుందుభి మోగించాలని, సర్పంచు ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపల్ కౌన్సిలర్ ఎలక్షన్లలో అత్యధిక సీట్లు గెలిపించుకునే దిశగా ప్రయత్నం చేయాలని, సమైక్యభావనతో అందరం కలిసి పోరాడి మెజార్టీ సీట్లు సాధించాలని, ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ విజయం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా రాష్ట్ర నాయకులు కుమ్మరసారయ్య మాజీ దళితమోర్చా జిల్లా అధ్యక్షులు బండారు రవీందర్,మండల ప్రధాన కార్యదర్శిలు బండారి శ్రీనివాస్ అరికాంతపు కృష్ణారెడ్డి,మండల ఉపాధ్యక్షులు రాసా బిక్షపతి జిల్లా నాయకులు పులి వెంకట్ రెడ్డి గూడూరు మహిపాల్ రెడ్డి,మండల నాయకులు తే ప్పరాజు బండారు తిరుపతి చిలకమరి రాజేంద్రప్రసాద్ కూస రత్నాకర్ రెడ్డి భూత్ అధ్యక్షులు పొడిచెట్టి రవి బోయిని కుమారస్వామి పులి భాస్కర్ రెడ్డి,అంతడుపుల పోచయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్యుల మండల అధ్యక్ష ఎన్నిక



తరిగొప్పుల ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ (సూర్య)జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు డాక్టర్ గంగి శెట్టి ప్రమోద్ కుమార్ ఆదేశాను సారం శనివారం రోజున తరిగొప్పుల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించారు బేజుగం లక్ష్మీ నారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి, జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గన్ను నరసింహులు తెలిపారు . ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు పడకండి రవీందర్, సరాబు ఆంజనేయులు,యూత్ జిల్లా అధ్యక్షులు గజ్జి సంతోష్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ బోనగిరి విద్యాసాగర,జోన్ చైర్మన్ లు గందె సోమన్న మా శెట్టి వేణుగోపాల్ బోనగిరి శ్రవణ్ కుమార్, జిల్లా నాయకులు బజ్జురి సంతోష్ కుమార్, జిల్లా యూత్ జిల్లా కోశాధికారి లిరిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారులిజీడిగం సుధాకర్ తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ రామిని సత్తయ్య జిడిగం బిక్షపతి జీడిగం కనకయ్య బబ్బుల సంపత్ కుమార్ బచ్చు శ్రీమన్నారాయణ జీడిగం శ్రీనివాస్ జీడిగం కృష్ణమూర్తి బుక్క శ్రీరాములు నాగ బండి రామ రాజేశం తేరాల ఉమామహేశ్వర్ ములుగు శ్రీనివాస్ బెజగం రాజేందర్ బెజగం భాస్కర్ మా శెట్టి సందీప్ బెజగం రాజు గోలి సతీష్ జీడిగం రవితేజ మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులందరూ పాల్గొన్నారు

## ఆయిల్ పామ్ సాగుపై ముగిసిన శిక్షణ శిబిరం







వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి8 మేజర్ న్యూస్(సూర్య)ఆత్మ వరంగల్ సౌజన్యంతో, కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు నందు నూనె గింజలు, మొక్కజొన్న,ఆయిల్ పామ్ సాగుపై కొనసాగుతున్నా వృత్తి నైపుణ్య శిక్షణ శిబిరం శనివారం ముగిసింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ హాజరై మాట్లాడుతూ నూనె గింజ పంటలు, ఆయిల్ పామ్ పంటల పై శిక్షణ ప్రాముఖ్యతను సంతరించుకుందని చెప్పారు.మన రాష్ట్రం ఈ పంటలను సాగు చేసుకుని రైతుల యొక్క నికర ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చుని ఇవి మంచి ప్రత్యామ్నాయ పంటలని తెలియజేశారు డాక్టర్ సి.హెచ్.సౌమ్య సేద్య విభాగ శాస్త్రవేత్త ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలోని ముఖ్య అంశాలను తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.చివరిగా గ్రామ యువతకు సర్టిఫికెట్లను అందించారు.ఈ కార్యక్రమంలో సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ రాజు, గ్రామీణ యువత,కెవికె సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్తల విజయోత్సవం



తరిగొప్పుల ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ (సూర్య) ఢిల్లీలో 26 సంవత్సరాల తర్వాత బిజెపి విజయం సాధించినందుకు తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బాణాసంచ కాల్చి మిఠాయిలు పంచడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతి కుంభ కోణాలతో ప్రజలు తీవ్రంగా విసిగిపోయి భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టడం చారిత్రాత్మక తీర్పు ఇది మాన్యశ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈరోజు సుస్థిరమైన పాలన నీతివంతమైన పాలన స్వచ్ఛమైన పాలన అది కేవలం భారతీయ జనతా పార్టీ ద్వారానే సాధ్యమైతుందని డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే ఢిల్లీ నగరం అభివృద్ధి సాధిస్తుందనిఆ దిశగా ప్రజలు గుర్తించి అఖండమైన ఘనవిజయన్ని అందించి ఢిల్లీ పీఠంలో భారతీయ జనతా పార్టీకి ఒక స్థానం కల్పించడం శుభసూచకం అన్నారు అదేవిధంగా ప్రజలను అన్ని వర్గాలను అన్ని కుల మతాలకు అతీతంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని నమ్మకంతో ఇవ్వడం జరిగింది ఈరోజు ఢిల్లీ ప్రజలు మంచి తీర్పు ఇవ్వడం జరిగింది అదేవిధంగా రేపు జరగబోయే కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ రేపు అధికారంలోకి రావడం ఖాయం అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపిటిసి జడ్పిటిసిలు భారతీయ జనతా పార్టీకి ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారు రాబోవు రోజులలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్రె యాదగిరి, తలకొక్కుల శ్రీనివాస్ యువమోర్చా నాయకుడు జంగ వీరకుమార్, పెదబోయిన రాజు యాదవ్ చిలువేరు వెంకటేష్, బీసీ మోర్చా మండల అధ్యక్షులు కావటిరాజు, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు మూడవ రాజు నాయక్, బూత్ అధ్యక్షులు రాంబ్రహ్మచారి కొన్నే రాజు శ్రీకాంత్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు పట్ల బిజెపి శ్రేణుల హర్షం



### బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు

కేసముద్రం. ఫిబ్రవరి 8 : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ అఖండ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపు కున్నారు. ఢిల్లీ రాష్ట్రంలో బీజేపీ అధ్వర్యంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో బీజేపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు బాణాసంచ పేల్చి,స్వీట్లను పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్ మాట్లాడుతూ... అవినీతి ఊబిలో కూరుకు పోయిన కేజ్రీవాల్ ప్రభుత్వం పై ఢిల్లీ ప్రజలు విసిగిపోయి ఆప్ పార్టిని తిరస్కరించి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కి అఖండ విజయం కట్టబెట్టిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కేసముద్రం మండల బిజెపి అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి,మండల మాజీ కోశాధికారి లెంకలపల్లి శ్రీనివాస్ , మండల మాజీ ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి,భువనగిరి ఉపేందర్ ,మల్యాల రాములు,ఇంటికన్నె మాజీ ఎంపీటీసీ రజిత వెంకటేష్, మంగిశెట్టి నాగయ్య, పోలేపల్లి సంపత్ రెడ్డి, ముదావత్ అశోక్,బానోత్ గణేష్,సింగంశెట్టి మధు, నవనీత్,జాటోత్ నరేష్ , ఎలగలబోయిన శ్రావణ్, వేల్పుల ఐలు ,బానోత్ సంపత్ , బొల్లోజు వీరన్న, సుగన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముదిరాజుల పెద్దమ్మ తల్లి బోనాలు



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 08(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలను శనివారం వైభవంగా నిర్వహించారు. గ్రామంలో పెద్దమ్మతల్లి ఆలయాన్ని నూతనంగా నిర్మించి, పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్ళు, శివసత్తుల పూనకాల మధ్య అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకొని, బోనాలు సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులు సుదూర ప్రాంతాల్లోని వారి బంధువులను, స్నేహితులను పిలిపించుకొని పెద్దమ్మ తల్లి జాతరను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.

## పేదవాడికి అండగా మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి



మొగుళ్లపల్లి ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్ల పల్లి మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన గుండారపు నరేష్ కుటుంబాన్ని శనివారం భూపాల్ పల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేష్ మృతి తీరని లోటు అని, ఆయన కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య, పిడిసిల్ల మాజీ గ్రామ సర్పంచ్ నైనికంటి ప్రభాకర్ రెడ్డి, చిట్యాల మాజీ డైరెక్టర్ ముదుపు రవి, గుడిమల్ల రమేష్, దేవునూరి కుమారస్వామి, రవి, గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



తొర్రూరు ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్(సూర్య)మండలంలోని పలు వివాహ వేడుకల్లో పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు. శనివారంతొర్రూరు పట్టణంలోని రామా ఉపేంద్ర గార్డెన్ , సన్నూరు క్రాస్ రోడ్డు వద్ద రెడ్డి ఫంక్షన్ హాల్ లో, జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివాహం అనేది పవిత్ర బంధమని, దాంపత్య జీవితం ప్రేమ, నమ్మకంతో నిండిపోవాలని ఆకాంక్షించారు. పెళ్లి అనేది కుటుంబాలకు, సమాజానికి మేలుకొలుపు అని, ఈ ఆనంద క్షణాల్లో భాగమవడం తనకు ఎంతో సంతోషం కలిగిస్తుందని అన్నారు.నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి కష్టాలు వచ్చిన కంటికి రెప్పలా ప్రతి కుటుంబాన్ని కాపాడుకోవడమే నా ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల, గ్రామస్థాయి నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు, పాల్గొన్నారు.

## ఆగిఉన్న ట్రాక్టర్ ను ఢీకొని ద్విచక్ర వాహన దారుడు మృతి

### - ఖమ్మం-వరంగల్ హైవే దంతాలపల్లి శివారులో ఘటన

### - దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు

దంతాలపల్లి ఫిబ్రవరి08 (సూర్య న్యూస్) శనివారంరాత్రి 7 గంటల 15 నిమిషాల సమయంలో దంతాలపల్లి గ్రామ శివారు ఖమ్మం వరంగల్ హైవే రోడ్డు పైన పత్తి మిల్లు సమీపంలో ఆగి ఉన్న ట్రాక్టర్ ను ఇనుగుర్తి మండలం చంద్రు తండా కు చెందిన బాదావత్ వీరు %ం/శీ% సూక్య, 49 సంవత్సరాలు అను వ్యక్తి తన యొక్క సొంత మోటార్ సైకిల్ పైన వెళుతుండగా రోడ్డుపైన ఆగి ఉన్న ట్రాక్టర్ను ఢీకొని ఛాతిపై మరియు తలపై తీవ్రమైన గాయాలు తగిలి చనిపోవడం జరిగినదని ఎస్సై పిల్లల రాజు తెలియజేశారు మృతుని కుమారుడు బాదావత్ సతీష్ 22 సంవత్సరాలు ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ గుగులోతు శ్రీను %ం/శీ% వీరు హచ్చుతండ పైకేసు నమోదు చేసి, పంచనామ నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ హాస్పిటల్ పంపనైనది.

## బండి సంజయ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన గంట



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి8 మేజర్ న్యూస్(సూర్య)భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా రెండవసారి గంట రవికుమార్ నియమింపబడిన సందర్భంగా శనివారం కరీంనగర్ లో జాతీయ ప్రధాన కార్యదర్శి,కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా అధ్యక్ష పదవి రావడానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.మోడీ పాలన లో బాగం అవుతూ, పార్టీ సిద్ధాంతాలకు లోబడి జిల్లాలో నడుచుకుంటూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు.రాష్ట్ర, జిల్లా బిజెపి నాయకులకు ప్రతి ఒక్కరి కి ధన్యావాదాలు తెలిపారు.

**-కూల్చిన పాఠశాల స్థలంలో కొంత స్థలాన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలకు కేటాయించాలి.**

**-కురవి ఎమ్మార్వోకి పిడిఎస్యు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత.**

**-ఆ స్థలంలోనే కొత్త పారిగోడ నిర్మించాలి.**

**-ప్రైవేటు కమర్షియ అవసరాలకు స్థలాన్ని కేటాయించకూడదు.**

**-పాత ఫర్నిచర్ ను ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలంపాట నిర్వహించాలి.**

**- పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్.**



కురవి పిబ్రవరి8,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కూల్చివేసిన స్థలంలో కొంత భాగాన్ని కురవి గిరిజన ఆశ్రమ పాఠశాలకు కేటాయించాలని పిడిఎస్యు ఆధ్వర్యంలో శనివారం మండల ఎంఆర్ఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ పాఠశాల పారిగోడను కూల్చి కొంత స్థలాన్ని కేటాయించి, అదే ప్రదేశంలో కొత్త పారిగోడను నిర్మించాలని కోరారు. గత 70 సంవత్సరాలుగా విద్యార్థులకు సేవలందించిన ఈ స్థలాన్ని ప్రైవేట్ కమర్షియల్ అవసరాలకు వినియోగించకూడదని, ఇది విద్యారంగానికి కేటాయించాల్సిన ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. ఈ స్థలాన్ని విద్యా ప్రయోజనాల కోసమే ప్రభుత్వ అధికారులు కేటాయించకపోతే, ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. పాత పాఠశాల భవనంలోని ఫర్నిచర్, తలుపులు, కిటికీలు, బల్లలు, కుర్చీలు మొదలైన వాటిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలం పాట నిర్వహించి, వచ్చిన నిధులను విద్యార్థుల సంక్షేమానికి వినియోగించాలని డిమాండ్ చేశారు. అక్రమ ప్రయోజనాలకు వాడితే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు . విద్యార్థుల హక్కులను కాపాడేందుకు ఎప్పుడైనా ఉద్యమానికి సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. స్థలాన్ని కురవి గిరిజన ఆశ్రమ పాఠశాలకు కొంత స్థలాన్ని కేటాయించి ప్రహరీ గోడను నిర్మించే విధంగా కృషి చేయాలని అధికారులను కోరారు. విద్యార్థుల హక్కుల కోసం పోరాటం చేస్తున్న పిడిఎస్యు నాయకత్వం, ఈ డిమాండ్లను త్వరలోనే నెరవేర్చాలని ప్రభుత్వ అధికారులను కోరారు. కార్యక్రమంలో నాయకులు సంగీత, రమాదేవి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ మృతి



## ప్రముఖుల నివాళులు

కురవి పిబ్రవరి8,మేజర్ న్యూస్ (సూర్య ): కురవి మండలం నల్లెల్ల గ్రామ మాజీ సర్పంచ్ కొరవి మండలం సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు,సీనియర్ రాజకీయ నాయకులు ఎర్రంరెడ్డి సుధాకర్ రెడ్డి వారి స్వగృహంలో స్వర్గస్తులవగా వారి భౌతిక కాయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, తక్కెళ్లపెల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీ మాలోత్ కవిత, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి వెంట గ్రంథాలయ మాజీ ఛైర్మన్ గుడిపూడి నవీన్ రావు, జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు తోట లాలయ్య,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్,నెహ్రు నాయక్,బొడ శ్రీను,బాధే నాగయ్య,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,గుండెబోయిన సూరయ్య,బొమ్మకంటి వెంకట్ గౌడ్ ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు చిత్తనురి శ్రీనివాస్ డోర్నకల్ నియోజకవర్గబి ఆర్ ఎస్ వి ఇంఛార్జి బండి దీపక్,ఆయుబ్ పాషా, బి ఆర్ ఎస్ నాయకులు బాణోత్ సంజీవ నాయక్,సయ్యద్ ఖాజా,చంద్రారెడ్డి,కృష్ణమూర్తి,శ్రీనివాస్, తదితరులు ఉన్నారుకురవి పిబ్రవరి8,మేజర్ న్యూస్ (సూర్య ): కురవి మండలం నల్లెల్ల గ్రామ మాజీ సర్పంచ్ కొరవి మండలం సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు,సీనియర్





రాజకీయ నాయకులు ఎర్రంరెడ్డి సుధాకర్ రెడ్డి వారి స్వగృహంలో స్వర్గస్తులవగా వారి భౌతిక కాయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, తక్కెళ్లపెల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీ మాలోత్ కవిత, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి వెంట గ్రంథాలయ మాజీ ఛైర్మన్ గుడిపూడి నవీన్ రావు, జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు తోట లాలయ్య,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్,నెహ్రు నాయక్,బొడ శ్రీను,బాధే నాగయ్య,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,గుండెబోయిన సూరయ్య,బొమ్మకంటి వెంకట్ గౌడ్ ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు చిత్తనురి శ్రీనివాస్ డోర్నకల్ నియోజకవర్గబి ఆర్ ఎస్ వి ఇంఛార్జి బండి దీపక్,ఆయుబ్ పాషా, బి ఆర్ ఎస్ నాయకులు బాణోత్ సంజీవ నాయక్,సయ్యద్ ఖాజా,చంద్రారెడ్డి,కృష్ణమూర్తి,శ్రీనివాస్, తదితరులు ఉన్నారు

# ప్రభుత్వ ఉద్యోగం రాగానే మొఖం చాటేసిన యువకుడు

**- ప్రేమ అనే పేరుతో పది సంవత్సరాలు యువతీతో సత్సంబంధాలు**

**- మరో యువతి తో నిశ్చితార్థం కుదిరించుకున్న యువకుడు**

**- మరిపెడ పోలీస్ స్టేషన్ లో బాధిత యువతి ఫిర్యాదు**

మరిపెడ,ఫిబ్రవరి 08,మేజర్ న్యూస్(సూర్య):ప్రభుత్వ ఉద్యోగం రాగానే 10 సంవత్సరాలుగా ప్రేమించిన యువతిని కాదన్నాడు ఓ యువకుడు కోటి రూపాయల ఆఫర్ తో మరో యువతీతో నిశ్చితార్థం కుదిరించుకున్న విషయం తెలిసి తాను నమ్మి మోసపోయానని గుండెలు పగిలేలా యువతీ రోధించిన తీరు పలువురుని కంటితడి పెట్టించింది.ఈ హృదయ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో చోటు చేసుకుంది బాధిత యువతి ఆమె బంధువుల కథనం ప్రకారం మండలంలోని గుర్రప్ప తండా గ్రామపంచాయతీకి చెందిన ఓ యువతి అదే మండలంలోని భూక్యతండకి చెందిన దూరపు బంధువైన భూక్య రాజేందర్ ప్రేమించుకున్నారు.వీరిద్దరూ హైదరాబాదులో చదువుకుంటూ 2015 నుంచి 2025 జనవరి నెల వరకు సుమారు పది సంవత్సరాలు వీరి మధ్య ప్రేమ ప్రయాణం నడిచింది.వారిద్దరి



ఒప్పందం మేరకు యువతి సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ రాజేందర్ చదువు కోసం సుమారు రూ.8 లక్షలు ఆర్థిక సహాయం అందించింది.ఆరు నెలల క్రితం సదరు యువకుడికి కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్టిపిసి చెన్నైలో చార్టెడ్ అకౌంటెంట్గా ఉద్యోగం వచ్చింది.ఉద్యోగం రాగానే మానత్వాన్ని మరిచిపోయి ప్రేమించిన యువతి కి ముఖం చాటేశాడు.జనగాం జిల్లాకు చెందిన మరో యువతీతో కోటి రూపాయలతో నిశ్చితార్థం కుదిరించుకున్నాడు. విషయం తెలుసుకున్న ఆ యువతి ఈనెల 6వ తేదీన మరిపెడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.ప్రేమికుడి చేతిలో తను ధారణంగా మోసపోయానని పోలీస్ స్టేషన్ ఎదుట యువతి రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది.పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు

## కిసాన్ అగ్రి మేళాలో పాల్గొన్న ములుకనూరు సొసైటీ రైతులు



భీమదేవరపల్లి, జనవరి 08(మేజర్ న్యూస్ సూర్య):హైదరాబాదులో నిర్వహించిన కిసాన్ అగ్రి మేళా వ్యవసాయ ప్రదర్శనలో ములుకనూరు సహకార గ్రామీణ బ్యాంక్ రైతులు శనివారం పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో వ్యవసాయానికి సంబంధించిన స్టాల్ లను ఏర్పాటు చేశారు. వ్యవసాయ రంగంలో రైతులకు ఉపయోగపడే వ్యవసాయ ఉత్పత్తులు, వ్యవసాయంలో తాజా పురోగతులు సాధించేందుకు వీలుగా రైతులకు అవగాహన కల్పించారు. ఎగ్జిబిషన్ లో వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు, ట్రాక్టర్లు, ఇంప్లిమెంట్స్ సహా విస్తృతమైన ఉత్పత్తులు, సేవలను ప్రదర్శించారు. ఇందులో సొసైటీ డైరెక్టర్ గుడికందుల శంకరయ్య, కాశిరెడ్డి ఆదిరెడ్డి, బుచ్చిరెడ్డి, రవీందర్ రెడ్డి, రాజు, మోహన్, ప్రవీణ్, ఐలయ్య, వ్యవసాయ అధికారులు స్వామి రావు, సాయి కృష్ణ, సాయికిరణ్ ఉన్నారు.

# మాజీ సర్పంచ్ మృతి.

## నివాళర్పించిన జాతీయ ఎస్ టీ కమిషన్ సభ్యులు

## జాటోత్ హుస్సేన్ నాయక్.



కురవి పిబ్రవరి8,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నల్లెల్ల గ్రామ సర్పంచ్. బీజేపీ రాష్ట్ర నాయకులు రచన రెడ్డి మామ ఎర్రం రెడ్డి సుధాకర్ రెడ్డి గుండెపోటు తో మరణించారు.విషయం తెలుసుకున్న జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### ఢిల్లీలో బిజెపి ఘనవిజయం
### గల్లీలో బిజెపి శ్రేణుల సంబరం



కాజీపేట ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ (సూర్య) ఢిల్లీ లో జరిగిన ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా కాజీపేట చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు చిర్ర నర్సింగ్ గౌడ్ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి, టపాసులు మేల్చడం జరిగింది. ఈ సందర్భంగా చిర్ర నర్సింగ్ గౌడ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ఢిల్లీ ప్రజలు గుర్తించి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని గెలిపించినందుకు ఢిల్లీ ప్రజలకు కాజీపేట బిజెపి నాయకుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, గిరి, తిప్పారపు కృష్ణంరాజు, బాలాజీ నాయక్, హరిబాబు, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### పాదయాత్ర గా తిరుమల-
### తిరుపతికి నూకల గౌతమ్ రెడ్డి
### ప్రజలు గ్రామ గ్రామన ఘన స్వాగతం



దంతాలపల్లి ఫిబ్రవరి08(సూర్య న్యూస్) మండలం అగపేట గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నూకల గౌతమ్ రెడ్డి తిరుమలకు కాలినడకన బయలుదేరారు,ఆయనను భక్తి శ్రద్ధలతో గ్రామస్తులు ఘనంగా సత్కరించి, సాగానంపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలా పాదయాత్ర గా తిరుమల-తిరుపతికి వెళ్లడం ఇది ఏడవసారి అని తెలియజేసారు, తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకొని నా మొక్కులు చెలించుకొని తిరిగి గ్రామానికి వస్తానని అన్నారు,అక్కడికి వెళ్ళడానికి కాలినడకన పది రోజులు పడుతుందని తెలియజెశారు,మా కుటుంభం తో పాటు ప్రజలంతా సుకంగా ఉండాలని ఆదేవుణ్ణి వేడుకుంటానని అన్నారు,ప్రజలు కూడా భక్తి భావాన్ని పొందించుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలోనాయకులు కొమిరెల్లి,వెంకన్న శ్రీను గ్రామ నాయకులు పాల్గొన్నారు, ఆయనపాదయాత్రకు కుమ్మరిముంట్ల,వేములపల్లి రామంజపురం, కుంటపల్లి,మద్దిరాల పలు గ్రామాల్లో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు

### ఢిల్లీ పీఠంపై బిజెపి బంపర్ విక్టరీ
### బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 08(మేజర్ న్యూస్ సూర్య):దేశ రాజధాని ఢిల్లీ పీఠంపై బిజెపి బంపర్ విక్టరీ కొట్టిందని, 26 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఢిల్లీలో బిజెపి పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని ఆ పార్టీ హన్మకొండ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించిన నేపథ్యంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎవరూ ఊహించని విధంగా భారతీయ జనతా పార్టీ కి పట్టం కట్టిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. దేశానికి గుండెకాయ లాంటి ఢిల్లీలో అవినీతిని అంతం చేసి, అభివృద్ధి పథంలో ఢిల్లీని నడిపించేందుకు బిజెపి కృషి చేస్తుందన్నారు.

# బిజెపి విజయోత్సవ సంబరాలు





**- బిజెపి మండల అధ్యక్షులు దామెరుపుల చంద్రమౌళి.**

సంగెం, ఫిబ్రవరి 08 (మేజర్ న్యూస్ సూర్య )భారతీయ జనతా పార్టీ సంగెం మండల శాఖ అధ్యక్షులు దామెరుపుల చంద్రమౌళి ఆధ్వర్యంలో ఢిల్లీలో అత్యధిక సీట్లతో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా సంగెం మండల కేంద్ర అంబేద్కర్ సెంటర్లో బిజెపి కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ....వికసిత్ భారత్ కు జై కొట్టిన ఢిల్లీ ప్రజలు అప్ పార్టీని చీపురుతో సహ ఉడ్చేసిన ఢిల్లీ ఓటర్లు మహాశయులకు ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ, కర్ణాటక లో కాంగ్రెస్ పాలనను చూసి గుండు సున్నా కే పరిమితం చేసి చీకొట్టిన ఢిల్లీ ప్రజలు చాలా మేధావులు అన్నారు.ఢిల్లీ నుండి గల్లీ వరకు బిజెపి తోనే మనమంతా ఉందామంటూ, నరేంద్ర మోడీ తోనే మేమంతా అని చాటిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు బిజెపి పార్టీ ఢిల్లీ పీఠం కైవసం చేసుకొన్న సందర్భంగా మండల బిజెపి కార్యకర్తలు ఎంతో సంతోషంగా ఉన్నారని, తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి అధికారం కట్టబెట్టేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమార్ స్వామి మైనారిటీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు ఎండి రహమతుల్లా కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి శేషాద్రి మాజీ జిల్లా కార్యదర్శి మెలుగురి శీను మాజీ ఎంపీటీసీ దేవేందర్ రెడ్డి ఓబీసీ మాజీ మండల అధ్యక్షులు రంగరాజు కృష్ణ మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు రెడ్డబోయిన సారమ్మ బిజెపి రాష్ట్ర మాజీ నాయకులు మెట్టుపల్లి నరసయ్య మండల నాయకులు పండ్ల శ్యామ్ మాజీ ఉపసర్పంచ్ బోనాల ఉప్పలయ్య ఎస్టి మోర్చా రాష్ట్ర నాయకులు సభావత్ మహేందర్ నాయక్ సంగెం భూత అధ్యక్షులు పవన్ సాయి నాలం శేఖర్ ఉడువుల రజనీకాంత్ తీగరాజుపల్లి భూత అధ్యక్షులు లింగం మురళీధర్ మాజీ గొర్ల కాపర్ల సంఘం జిల్లా కన్వీనర్ జక్క చేరాలు బాప్సాక అశోక్ మండల నాయకులు ఓదెల శంకర్ పెండ్లి రమేష్ దాసరి కుమార్ భూత అధ్యక్షులు హనుమకొండ స్వామి బెజ్జంకి వీరస్వామి గాలి కుమారస్వామి పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ పోరం మండల అధ్యక్షుని మృతి

### నివాళులు అర్పించిన కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు
### జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి.

కురవి ఫిబ్రవరి8,మేజర్ న్యూస్ (సూర్య ):కురవి మండలం గ్రామం నల్లెల్ల మాజీ సర్పంచ్ ఎర్రం రెడ్డి సుధాకర్ రెడ్డి అకాల మరణాన్ని చింతిస్తూ నల్లెల్లలో వారి భౌతిక కాయాన్ని సందర్శించిన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అయన వెంట కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం , డోర్నకల్, కురవి , సీరోల్ మండల కోఆర్డినేటర్ కాలం రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు బండి శ్రీనివాస్, సిరోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, లింగ్య నాయక్ కురవి మండల



యూత్ ఉపాధ్యక్షులు దయ్యాల శ్రీధర్, సిరోల్ మండల యువజన నాయకులు ఆంగోత్ సురేష్ నాయక్, వీసంపల్లి ఉమేష్ సిరోల్ మండల యువజన కాంగ్రెస్ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.